నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 14-10-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:27 సంచిక:62 పేజీలు:4 వెల: రూ.1/-

వచ్చే ఏడాది దేశీయంగా కరోనా వ్యాక్సిన్

ఒకటి కంటే ఎక్కువ సంస్థల నుంచి అందుబాటులోకి టీకా
ప్రజలకు పంపిణీకి నిపుణుల బృందం ప్రణాళికలు
వెల్లడించిన కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ వెల్లడి

న్యూఢిల్లీ,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): వచ్చే ఏడాది ప్రారంభానికి భారత దేశానికి వ్యాక్సిన్ వచ్చే అవకాశం ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ ఆశాభావం వ్యక్తం చేశారు. పలు సంస్థల నుంచి దేశంలో టీకా అందుబాటులో ఉండొచ్చని అన్నారు. ఒకటి కంటే ఎక్కువ సంస్థల నుంచి వచ్చే ఏడాది ప్రారంభానికి భారత్‌లో టీకా అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నాం. మా నిపుణుల బృందాలు టీకా పంపిణీకి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేస్తున్నాయని మంత్రి వెల్లడించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో కరోనా వ్యాక్సిన్‌ను ఎలా పంపిణీ చేయాలన్న కార్యాచరణ ప్రణాళికను నిపుణులు తయారు చేస్తున్నట్లు కూడా ఆయన స్పష్టం చేశారు. టీకాలను ముందుగా ఎవరికి ఇవ్వాలి, టీకాలను భద్రపరిచేందుకు కోల్డ్ చైన్ ఫెసిలిటీలను బలోపేతం చేస్తున్నట్లు హర్షవర్ధన్ తెలిపారు. మంత్రిమండలి సమావేశంలో ఆయన ఈ విషయాన్ని చెప్పినట్లు తెలుస్తోంది. భారత జనాభా దృష్ట్యా కేంద్రం ఒకటి కంటే ఎక్కువ టీకా అభివృద్ధి సంస్థలతో జట్టు కట్టాల్సిన అవసరం ఉందని సండే సంవాద్ తాజా ఏపిసోడ్‌లో మంత్రి ప్రజలకు వెల్లడించిన సంగతి తెలిసిందే. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) చీఫ్ సైంటిస్ట్ సౌమ్యా స్వామినాథన్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. టీకా 2020 చివరిలో, వచ్చే ఏడాది ప్రారంభంలో రిజిస్ట్రేషన్‌కు సిద్ధంగా ఉండొచ్చన్నారు. ప్రస్తుతానికి, సుమారు 40 టీకాలు వివిధ దశల్లో క్లినికల్ ట్రయల్స్ ప్రయోగాల స్థాయిలో ఉన్నాయి. వాటిలో 10 టీకాలు మూడో దశకు చేరుకున్నాయి. దాదాపుగా చివరి దశ. ఇది మనకు వాటి భద్రత, సమర్థతను తెలియజేస్తున్నాయని ఆమె తెలిపారు.

ఇదిలా ఉండగా, గడచిన 24 గంటల్లో 55,342 కొత్త కేసులు నమోదు కాగా.. దేశంలో మొత్తం కేసుల సంఖ్య 71,75,881కి చేరింది. వీరిలో ఇప్పటివరకు 62,27,296 మంది వైరస్ నుంచి కోలుకుని ఇళ్లకు వెళ్లారు. ఇక గత 24 గంటల్లో మరో 706 మంది కరోనాకు బలయ్యారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 1,09,856కి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంగళవారం వెల్లడించింది. భారత్‌లో ప్రస్తుతం నాలుగు కంపెనీలు కరోనా వైరస్ వ్యాక్సిన్‌కు అడ్వాన్స్‌డ్ దశలో పరీక్షలు నిర్వహిస్తున్నాయి. వచ్చే ఏడాది తొలి క్వార్టర్‌లోనే వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు మంత్రి హర్షవర్ధన్ గతంలోనే పేర్కొన్న విషయం తెలిసిందే. భారత జనాభాను దృష్టిలో పెట్టుకుంటే, ఒక వ్యాక్సిన్ కంపెనీ ఈ జనాభా మొత్తానికి టీకాలను సరఫరా చేయలేదన్నారు. 2021 ప్రారంభంలో భారత్ లో రెండు మూడు మార్గాల నుంచి కరోనా వ్యాక్సిన్ లభించే అవకాశం ఉంది అని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి హర్ష వర్ధన్ ప్రకటించారు. దేశంలో కరోనావైరస్ వ్యాక్సిన్ పంపిణీని ప్లాన్ చేయడానికి నిపుణుల బృందాలు వ్యూహాలను రూపొందిస్తున్నాయని హర్ష్ వర్ధన్ చెప్పారు. కేంద్ర మంత్రులతో ఆయన సమావేశం నిర్వహించారు. భారతదేశంలో కరోనా వైరస్ వ్యాక్సిన్ లభ్యత, దేశంలో దాని పంపిణీపై హర్ష్ వర్ధన్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. మన దేశంతో పాటుగా దాదాపు 20 దేశాల్లో కరోనా వ్యాక్సిన్ తయారు చేస్తున్నారు.

సిపిఐనేత గుండా మల్లేశం కన్నుమూత

సంతాపం ప్రకటించిన సిఎం కెసిఆర్

హైదరాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): సీపీఐ సీనియర్ నాయకుడు గుండా మల్లేశ్(75) కన్నుమూశారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎమ్మెల్యే మల్లేశ్.. నిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గుండా మల్లేశ్ మృతిపట్ల సీపీఐ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ప్రజల సందర్శనార్థం గుండా మల్లేశ్ భౌతికకాయాన్ని నారాయణగూడలోని మక్దూమ్ భవన్‌కు తరలించారు. అనంతరం మల్లేశ్ భౌతికకాయాన్ని బెల్లంపల్లికి తరలించనున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి మల్లేశ్ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. సిపిఐ సీనియర్ నేత మల్లేశం మృతికి సిఎం కెసిఆర్ సంతాపం ప్రకటించారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నాలుగుసార్లు శాసనసభకు ఎన్నికైన ఆయన సమస్సపై పోరాడారని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మల్లేశం మృతి తీరని లోటని సిపిఐ నేతలు నారాయణ,చాడ వెంకట్ రెడ్డి తదితరులు సంతాపం తెలిపారు.

వ్యవసాయ సంస్కరణలతో వ్యాపారవేత్తలుగా రైతులు

అన్నదాతలను ఔత్సాహికులుగా మార్చేందుకు చర్యలు
కరోనాతో ప్రమాదం తొలగిపోలేదన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చరిత్రాత్మక వ్యవసాయ సంస్కరణలతో రైతులు ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా మారుతారని ప్రధాని మోదీ అన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు కూడా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మాజీ కేంద్ర మంత్రి బాలాసాహెబ్ విఖే పాటిల్ ఆటోబయోగ్రఫీ విడుదల సందర్భంగా ప్రధాని మోదీ వర్చువల్ సమావేశంలో మాట్లాడారు. ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వ్యవసాయ చట్టాలను చరిత్రాత్మకంగా కీర్తించిన మోదీ.. అన్నదాతలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నట్లు తెలిపారు. గుజరాత్, మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో అత్యధిక స్థాయిలో పాలు, చెరుకు, గోధుమ ఉత్పత్తి జరుగుతున్నదని, అలాంటి స్థానిక వ్యాపారం దేశాన్ని ముందుకు తీసుకువెళ్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో దేశంలో సరిపడా ఆహార నిల్వలు లేవన్నారు. ఆ రోజుల్లో కేవలం ఆహార ఉత్పత్తిపై దృష్టి పెట్టారని, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు రైతులు చాలా కష్టపడే వారన్నారు. కానీ ప్రభుత్వాలు విధాన కర్తలు.. రైతుల లాభంపై దృష్టి పెట్టలేదన్నారు. ఉత్పత్తిపై దృష్టిన వారంతా రైతు ఆదాయాన్ని విస్మరించినట్లు తెలిపారు. అయితే ఇప్పుడు ఆ ఆలోచన మారిందన్నారు. భారత్‌లో కరోనా వైరస్ కేసులు మంగళవారం రెండు నెలల కనిష్టస్థాయిలో నమోదైన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహమ్మారిపై మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. వ్యాక్సిన్ బయటకు వచ్చే వరకూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. భౌతిక దూరం పాటించడం వంటి కోవిడ-19 నిబంధనలను విధిగా పాటించాలని వైరస్ ముప్పు మనల్ని ఇంకా వెంటాడుతూనే ఉందని అన్నారు. దేశంలో ఇంకా కరోనా వైరస్ ముప్పు ఉన్నట్లు కూడా ప్రధాని వెల్లడించారు. సోషల్ డిస్టాన్సింగ్, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. మంగళవారం రెండు నెలల కనిష్టస్థాయిలో మాస్క్‌లు ధరించడం, భౌతిక దూరం పాటించడం వంటి నిబంధనల విషయంలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించరాదని కోరారు. కరోనా వైరస్ ప్రమాదం ఇంకా కొనసాగుతోందని, మహారాష్ట్రలో పరిస్థితి కొంత ఆందోళనకరంగా ఉందని వ్యాక్సిన్ వచ్చేవరకూ జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాగా, గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా కరోనా వైరస్ కేసుల సంఖ్య 55,342గా నమోదైంది. ఆగస్ట్ 18 తర్వాత కేసుల సంఖ్య మంగళవారం అతితక్కువగా నమోదైంది. గత నెలలో 90,000కు పైగా కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య నమోదవగా తాజాగా ఆ సంఖ్య సగానికి పడిపోయింది. ఇక తాజా కేసులతో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 71.75 లక్షలకు చేరగా మరణించిన వారి సంఖ్య 1,09,856గా నమోదైంది.

నాలుగు బిల్లులకు శాసనసభ ఆమోదం

రిజిస్ట్రేషన్ చట్టాలకు సవరణలు
ల్యాండ్ కన్వర్షన్ బిల్లుకూ సభ ఆమోదం
బిల్లుల ఆమోదం తరవాత సభ నిరవధిక వాయిదా

హైదరాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): మంగళవారం పత్యేకంగా సమావేవమైన తెలంగాణ అసెంబ్లీ నాలుగు కీలక బిల్లులకు ఆవోదం తెలిపింది. మంగళవారం స్టాంపుల రిజిస్ట్రేషన్ చట్టాలకు సంబంధించిన బిల్లు, అగ్రికల్చర్ ల్యాండ్ సవరణ బిల్లు, జీహెచ్ఎంసీ చట్ట సవరణ బిల్లు, క్రిమినల్ ప్రొసీజర్ సవరణ బిల్లును ఆయా శాఖల మంత్రులు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. జీహెచ్ఎంసీ చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఇకపోతే అసెంబ్లీలో ఇండియన్ స్టాంప్ బిల్లు తెలంగాణ 2020, తెలంగాణ అగ్రికల్చర్ ల్యాండ్ సవరణ బిల్లు కన్వర్షన్ నాన్ అగ్రికల్చర్ ల్యాండ్- 2020, జీహెచ్ఎంసీ సవరణ బిల్లు - 2020, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సవరణ బిల్లు - 2020కు సభ ఆమోదం తెలిపింది. అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ శాసనసభ కీలకమైన నాలుగు బిల్లులకు ఆమోదం తెలిపింది.కేవలం చట్టసవరణ కోసం ఉద్దేశించిన సమావేశాలు కావడంతో ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఇండియన్ స్టాంప్ బిల్లు తెలంగాణ2020, తెలంగాణ అగ్రికల్చర్ ల్యాండ్ సవరణ బిల్లు(కన్వర్షన్ నాన్ అగ్రికల్చర్ ల్యాండ్)- 2020ను శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి, జీహెచ్ఎంసీ సవరణ బిల్లు-2020ను పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సవరణ బిల్లు - 2020ను న్యాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రవేశపెట్టారు. భూముల ప్రాథమిక విలువ నిర్ధరణకు సంబంధించి నబ్ రిజిస్ట్రార్లక్రు 47ఏ కింద విచక్షణాధికారాలను తొలగిస్తూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల చట్టానికి సవరణ చేశారు. తెలంగాణ అగ్రికల్చర్ ల్యాండ్ సవరణ బిల్లు కన్వర్షన్ నాన్ అగ్రికల్చర్ ల్యాండ్- 2020 వ్యవసాయ భూములను వ్యవసాయేతరంగా బదలాయించేందుకు అధికారులకు విచక్షణాధికారాలు రద్దు చేశారు.

ధరణి ద్వారానే ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకునేలా నాలా చట్టాన్ని సవరించారు. వ్యవసాయేతర ఆస్తులకు కూడా గుర్తింపు సంఖ్య ఇచ్చేలా చట్టానికి సవరణలు చేశారు. హైకోర్టు సూచన మేరకు నిందితులకు పూచీకత్తు అంశానికి సంబంధించిన సీఆర్పీసీ చట్టాన్ని సవరించారు. వీటి ఆమోదం అనంతరం

తెలంగాణ శాసనసభ నిరవధికంగా వాయిదా పడింది. మంగళవారం ఉదయం 11:30 గంటలకు ప్రారంభమైన శాసనసభ మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది. కేవలం చట్ట సవరణ కోసం ఉద్దేశించిన సమావేశాలు కావడంతో ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. తెలంగాణ శాసనసభ సమావేశాలు ప్రారంభం కాగానే

సభలో నాలుగు బిల్లులను ప్రవేశపెట్టారు. జీహెచ్ఎంసీ సహా నాలుగు చట్టాల సవరణ కోసం బిల్లులను సభలో ఆయా శాఖల మంత్రులు ప్రవేశపెట్టారు. ఇండియన్ స్టాంప్ బిల్లు (తెలంగాణ) 2020, తెలంగాణ అగ్రికల్చర్ ల్యాండ్ సవరణ బిల్లు(కన్వర్షన్ నాన్ అగ్రికల్చర్ ల్యాండ్)- 2020, జీహెచ్ఎంసీ సవరణ బిల్లు - 2020, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సవరణ బిల్లు - 2020కు సభ ఆమోదం తెలిపింది. అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.

అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత

పలువురి ఆందోళనలను అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి బీజేపీ, సీపీఐ, ,నిరుద్యోగ సంఘాల నేతలు యత్నించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు దగ్గరపడుతుండటంతో జీహెచ్ఎంసీ చట్టాన్ని సవరించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు మంగళవారం ఉదయం రాష్ట్ర అసెంబ్లీ సమావేశమైంది. అయితే, జీహెచ్ఎంసీ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ బీజేపీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున అసెంబ్లీ వద్దకు చేరుకున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నప్పటికీ పోటీ చేయవచ్చునే చట్టసవరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. రిజర్వేషన్లు చేయకుండా జీహెచ్ఎంసి ఎన్నికలకు వెళ్లకూడదని డిమాండ్ చేశారు. ఇక డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం సీపీఐ, ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కూడా అసెంబ్లీ వద్ద నిరసనకు దిగారు. కాషాయ పార్టీ, సీపీఐ, నిరుద్యోగ సంఘాల నేతలు, కార్యకర్తలు ఒక్కసారిగా అసెంబ్లీ వైపు దూసుకెళ్లేందుకు యత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకున్నారు. వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అసెంబ్లీ వద్ద గతంలో జరిగిన సంఘటనల దృష్ట్యా ఉదయం నుంచే అక్కడ పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు.

జీహెచ్ఎంసి సవరణలకు అసెంబ్లీ ఆమోదం

బిల్లును ప్రవేశ పెట్టిన మంత్రి కెటిఆర్
మూజువాణి ఓటుతో ఆమోదించిన సభ
ఇక పదేళ్లకోమారు గ్రేటర్ రిజర్వేషన్లు
ప్రభుత్వం అనుమతితోనే ఎన్నికల నిర్వహణకు ఓకే

హైదరాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): జీహెచ్ఎంసీ చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ చట్ట సవరణ కోసమే అసెంబ్లీ మంగళవారం ప్రత్యేకంగా సమావేశమయ్యింది. జీహెచ్ఎంసీ చట్టానికి ప్రభుత్వం ఐదు సవరణలు చేసింది. ఈ బిల్లును పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సభలో ప్రవేశపెట్టి సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరంగా సమాధానం ఇచ్చారు. అనంతరం బిల్లును ఆమోదిస్తున్నట్లు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బిల్లుపై ఎలాంటి అభ్యంతరాలు లేకుండా సభ్యులు తమ ఆమోదం తెలిపారు. అలాగే సవరణలపై చర్చించారు. సవరణల్లో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలో 10 శాతం గ్రీన్ బ్జడెట్‌కు కూడా సభ ఆమోదం తెలిపింది. గతంలో 2.5 శాతం ఉన్న గ్రీన్ బ్జడెట్‌ను 10 శాతానికి పెంచుతున్నట్లు కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో 5 నుంచి 6 శాతం గ్రీన్ కవర్ పెరిగిందని కేంద్రం ఓ నివేదిక విడుదల చేసింది. గ్రామాల్లో, పట్టణాల్లో హరితహారం విజయవంతంగా కొనసాగుతోందని అన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టంలో 10 శాతం బ్జడెట్‌ను గ్రీన్ కవర్‌కు కేటాయించామన్నారు. 85 శాతం మొక్కలు బతకాలనే ఉద్దేశంతో అధికారులు, ప్రజాప్రతినిధులకు అప్పజెప్పామన్నారు. పంచాయతీ రాజ్, పురపాలక చట్టం మాదిరిగానే జీహెచ్ఎంసీ చట్ట సవరణలో మార్పులు తీసుకువస్తున్నామని తెలిపారు. కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న నగరాన్ని హరితనగరంగా మార్చేందుకు ఈ సవరణ ఉపయోగపడు తుందన్నారు. జీహెచ్ఎంసీ చట్ట సవరణ బిల్లులో భాగంగా 10 ఏళ్లకోసారి రిజర్వేషన్ల మార్పునకు సభ ఆమోదం తెలిపింది. మాటిమాటికి రిజర్వేషన్లు మార్చడం వల్ల ప్రజాప్రతినిధులకు జవాబుదారీతనం లేకుండా పోతోంది. రెండు టర్మ్‌లు ఒకే రిజర్వేషన్ ఉండేలా పంచాయతీరాజ్, పురపాలక చట్టంలో తీసుకువచ్చాం. అదే పాలసీని జీహెచ్ఎంసీ యాక్ట్‌లో చేర్చతున్నామని మంత్రి కేటీఆర్ చెప్పారు. దీని వల్ల ప్రజాప్రతినిధులు ప్రజలకు మరింత చేరువై అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. నాలుగు రకాల వార్డు వాలంటీర్ల కమిటీల ఏర్పాటుకు సభ ఆమోదం తెలిపింది. ప్రజల భాగస్వామ్యంతోనే నాలుగు రకాల కమిటీలు తీసుకురాబోతున్నామని తెలిపారు. ఈ కమిటీల్లో 50 శాతం మహిళలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శక్తివంతమైన అస్త్రంగా ఈ కమిటీలను తయారు చేయబోతున్నామని చెప్పారు. నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచేందుకే వార్డు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వార్డు కమిటీల ఏర్పాటు ఉంటుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఉందన్నారు. యూత్ కమిటీ, మహిళా కమిటీ, సినీయర్ సిటిజెన్ కమిటీ,ఎమినెంట్ సిటిజెన్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. కమిటీల్లో అన్ని వర్గాల వారికి అవకాశం వస్తుంది. మూడు నెలలకొకసారి సమావేశాలు నిర్వహిస్తాం. కమిటీల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వాన్ని ఎన్ఈసీ సంప్రదించాలని జీహెచ్ఎంసీ చట్ట సవరణ చేశారు. దీనికి కూడా సభ ఆమోదం తెలిపింది. అంతకుముందు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టానికి 5 సవరణలు తీసుకువస్తున్నట్లు అసెంబ్లీలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. 50 స్థానాల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ చట్ట సవరణ.. 10 శాతం బ్జడెట్‌ను పచ్చదనం కోసం కేటాయిస్తూ రెండవ చట్ట సవరణ.. అధికారుల్లో, ప్రజాప్రతినిధుల్లో జవాబుదారీతనం పెంచుతూ మూడవ చట్ట సవరణ.. జీహెచ్ఎంసీ రిజర్వేషన్ రెండు పర్యాయాలు కొనసాగిస్తూ నాల్గవ చట్ట సవరణ.. రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించిన తర్వాతే రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించేలా ఐదవ చట్ట సవరణ చేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. ఇకపోతే మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్న తమ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సవరణ తీసుకువచ్చిందని, ఇది దేశంలోనే మొదటిసారి అని కేటీఆర్ అన్నారు. ఇక రాష్ట్రంలో హరితహారం వల్ల పచ్చదనం పెరిగిందని కేంద్ర నివేదిక తెలిపినట్లు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు మరింత చేరువై అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. నాలుగు రకాల వార్డు వాలంటీర్ల కమిటీల ఏర్పాటుకు సభ ఆమోదం తెలిపింది. ప్రజల భాగస్వామ్యంతోనే నాలుగు రకాల కమిటీలు తీసుకురాబోతున్నామని తెలిపారు. ఈ కమిటీల్లో 50 శాతం మహిళలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శక్తివంతమైన అస్త్రంగా ఈ కమిటీలను తయారు చేయబోతున్నామని చెప్పారు. మాటిమాటికి రిజర్వేషన్లు మార్చడం వల్ల ప్రజాప్రతినిధులకు జవాబుదారీ తనం లేకుండా పోతోంది. రెండు టర్మ్‌లు ఒకే రిజర్వేషన్ ఉండేలా పంచాయతీరాజ్, పురపాలక చట్టంలో తీసుకువచ్చాం. అదే పాలసీని జీహెచ్ఎంసీ యాక్ట్‌లో చేర్చతున్నామని మంత్రి కేటీఆర్ చెప్పారు. దీనిపై భట్టి విక్రమార్క, సీతక్క, సుధీర్ రెడ్డి, బలాలా తదితరులు మాట్లాడారు.

కార్మికులకు 28 శాతంగా సింగరేణి బోనస్

-23న అందజేస్తామన్న ఎండి శ్రీధర్

హైదరాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సింగరేణిలో లాభాల బోనస్ 28 శాతంను ఈ నెల 23వ తేదీన చెల్లిస్తున్నట్లు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ ప్రకటించారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ 2019-20 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలు 993.86 కోట్ల రూపాయలు కాగా, సీఎం ఆదేశం మేరకు దీనిలో 28 శాతం అనగా 278.28 కోట్ల రూపాయలను సంస్థలోని ఉద్యోగులకు 23వన పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సగటున ఒక్కో కార్మికునికి 60,468 రూపాయల లాభాల బోనస్ లభించే అవకాశముందని వివరించారు. కరోనా నేపథ్యంలో మార్చి 2020 జీతాల్లో మినహాయించిన జీతాన్ని కూడా ఈ లాభాల బోనస్‌తో పాటు కలిపి 23వ తేదీనే కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా దసరా పండుగ అడ్వాన్స్ సొమ్ము ఒక్కొక్కరికి 25 వేల రూపాయలను ఈ నెల 19వ తేదీన ఉద్యోగుల ఖాతాల్లో చెల్లిస్తున్నామని వివరించారు. కొవిడ్- 19 నేపథ్యంలో కంపెనీ ఆర్థిక పరిస్థితులు కొంత ఇబ్బందికరంగా ఉంది. అయినప్పటికీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గత ఏడాది మాదిరిగానే 28 శాతం లాభాల బోనస్ ను ఈ ఏడాది కూడా చెల్లించడానికి సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల తరపున ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సీఎండీ పేర్కొన్నారు.

రాజ్యసభలో 11స్థానాలకు 9న ఎన్నికలు

న్యూఢిల్లీ,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): నవంబర్ 9న రాజ్యసభలోని 11 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం ఖాళీల్లో ఉత్తరప్రదేశ్‌లో 10, ఉత్తరాఖండ్‌లో ఒక స్థానానికి ఈ ఎన్నికలు జరగనున్నాయని భారత ఎన్నికల కమిషన్ మంగళవారం తెలిపింది. ఈ నెల 27కి నామినేషన్లకు తుది గడువు అని, నవంబర్ 2లోపు నామినేషన్ ఉపసంహరణ సమయం ఉందని ఈసీఐ పేర్కొంది. కరోనా వైరస్ వ్యాప్తి కాలంలో ఎన్నికలు జరుగుతుండడంతో.. కోవిడ-19 ఆరోగ్య నియమాలను తప్పనిసరి చేసినట్లు ఈసీ పేర్కొంది. మాస్కులు, థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి అని, సానిటైజర్ ఉపయోగించాలని, భౌతిక దూరం నియమాలను అతిక్రమించరాదని ఈసీ ఓ ప్రకటనలో పేర్కొంది.ఎక్కడానా సెల్లార్‌లోకి వర్షం నీరు వస్తే విద్యుత్ సరఫరా నిలిపివేయాలని, లేదంటే షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉంటుందని ప్రభాకర్‌రావు హెచ్చరించారు.

విశ్వనగరంగా హైదరాబాద్ పురోగతి

రాజకీయాలకు అతీతంగా వార్డు కమిటీల ఏర్పాటు
జవాబుదారీ తనం కోసమే పదేళ్లకోమారు రిజర్వేషన్లు
మహిళలకు 50శాతం రిజర్వేషన్లు మా ఘనతే
బిసి రిజర్వేషన్లలో మార్పులు లేవు
శాసనసభలో వెల్లడించిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): జీహెచ్ఎంసీ చట్ట సవరణలో భాగంగా వార్డు కమిటీలను నియమిస్తు న్నట్లు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శాసనసభలో ప్రకటించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచేందుకే వార్డు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వార్డు కమిటీల ఏర్పాటు ఉంటుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఉందన్నారు. యూత్ కమిటీ, మహిళా కమిటీ, సినీయర్ సిటిజెన్ కమిటీ,ఎమినెంట్ సిటిజెన్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. కమిటీల్లో అన్ని వర్గాల వారికి అవకాశం వస్తుంది. మూడు నెలలకొకసారి సమావేశాలు నిర్వహిస్తాం. కమిటీల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. యధాతథంగా బీసీల రిజర్వేషన్ కొనసాగుతోందన్నారు. బీసీల విషయంలో 33 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ 83 మంది బలహీన వర్గాల సోదరులను గెలిపించుకున్నామని చెప్పారు. భూతగాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. రాష్ట్రంలోని పట్టణాల్లో కానీ, గ్రామాల్లో కానీ స్థిరాస్తుల విషయంలో చిక్కులు, ఇబ్బందులను తొలగించి.. వారికి యాజమాన్య హక్కు కల్పించాలన్న సంకల్పంతో సీఎం కేసీఆర్ ఉన్నారని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. 50 స్థానాల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ చట్ట సవరణ.. 10 శాతం బ్జడెట్‌ను పచ్చదనం కోసం కేటాయిస్తూ రెండవ చట్ట సవరణ.. అధికారుల్లో, ప్రజాప్రతినిధుల్లో జవాబుదారీతనం పెంచుతూ మూడవ చట్ట సవరణ.. జీహెచ్ఎంసీ రిజర్వేషన్ రెండు పర్యాయాలు కొనసాగిస్తూ నాల్గవ చట్ట సవరణ.. రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించిన తర్వాతే రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్

నేటినిజం
బుధవారం 14-10-2020

పట్టభద్రులు ఓటు పట్టా పుచ్చుకోవాలి

పట్టభద్ర ఓటు నమోదులో పట్టభద్రులు పెద్దగా ఆసక్తి చూపకపోవడం వాంఛనీయం కాదు. అలాగే పలు పార్టీల నేతలు వచ్చి నమోదు చేయిస్తున్న తీరు కారణంగా వారు ఆయా పార్టీల ఉచ్చులో పడరాదు. పట్టభద్రులు సులువుగా తమ ఓటును నమోదు చేయించుకునే అవకాశం ఉంది. వారు తమకుతాముగా ఓటును నమోదు చేయించుకుని తమకు నచ్చిన వ్యక్తికి ఓటేసేందుకు సిద్ధంగా ఉండాలి. తమకెందుకులే అన్న ధోరణి కూడా సరికాదు. రాజకీయ పార్టీలు రంగంలోకి దిగి ఓటు నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. దీంతో ఆయా పార్టీల ప్రభావం మనపై పడే ప్రమాదం ఉంది. పట్టభద్రులైన వారు తమకుతాముగా స్వంతంగా ఓటు నమోదు చేయించుకుని ఎన్నికల్లో తమ ఆకాంక్షను చాటాలి.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పని ఏ మాత్రం కాదు. పట్టభద్రులైన ఉద్యోగులు, నిరుద్యోగులు స్వతంత్రంగా ఆలోచించాలి. తమ ఆకాంక్షను వచ్చే ఎన్నికల్లో ప్రతిఫలించేలా చేసుకోవాలి. అరుదుగా వచ్చే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. పట్టభద్రులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఓటు హక్కు రూపంలో ప్రభుత్వానికి చేరవేసే అద్భుత అవకాశం ఎన్నికల రూపంలో వచ్చింది. దీనిని ఏమాత్రం విస్మరించరాదు. ఎన్నికల సంఘం కూడా ప్రత్యేక డ్రైవ్‌ను ఏర్పాటు చేసి ఓటు హక్కు నమోదుకు కృషి చేస్తోంది. అందుకు విద్యావంతులు ముందుకు రావాలి. తోటి వారికి తోడ్పాటు అందించాలి. స్వచ్ఛంద సంస్థలు కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పట్టభద్రులను చైతన్యవంతులను చేయాలి. భారత రాజ్యాంగం కల్పించిన ప్రతిష్ఠాత్మక ఓటు హక్కును ఉపయోగించుకుని పట్టభద్రులు తమ నాయకులను ఎన్నుకునే అవకాశాన్ని వినియోగించుకుంటే మంచిది. అందుకు తొలి అడుగుగా తొలుత ఓటు నమోదుకు ముందుకు రావాలి. ఓటు నమోదు చేసుకోవడం మాత్రమే కాదు ఓటు హక్కును వినియోగించుకోవడం కూడా బాధ్యతగా గుర్తించాలి. అయితే ఈ హక్కును వినియోగించు కోవడంలో పట్టభద్రుల నిర్లక్ష్యం విస్మయాన్ని కలిగిస్తోంది. ఓటును నమోదు చేసుకోవడంతో పాటు వచ్చే ఎన్నికల్లో సమర్థులైన అభ్యర్థులు రంగంలో ఉన్నారా లేదా అని గుర్తించాలి. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం.

ఈ హక్కును అనుసరించి భారతదేశంలో ఎన్నికల విధానం ద్వారా ప్రభుత్వాలను ప్రజలే ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. అందుకు ఓటు హక్కును కేవలం హక్కుగానే కాకుండా సామాజిక బాధ్యతగా ప్రజలు గుర్తించాలి. అయితే ఆ బాధ్యతల నుండి సామాన్య ప్రజలు చాలా సులభంగా తప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో పట్టభద్రులు కూడా సామాన్యుల లాగా తమకెందుకులే అన్న ధోరణిలో ఉండడం సరికాదు. పాలకులను ఎన్నుకోవడంలో ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామిక బాధ్యతగా గుర్తించాలి. ఉమ్మడి హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్ నగర్ జిల్లాలతో పాటు,వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో ఓటు నమోదు ప్రక్రియ సాగుతోంది. నవంబర్ వరకు ఇది కొనసాగనుంది. గణాంకాలను పరిశీలిస్తే హైదరాబాద్ వంటి పట్టణంలో ఓటు హక్కు వినియోగం అత్యల్పంగా ఉంటుంది. ఇక మరి కొందరయితే కనీసం తమ ఓటు హక్కును నమోదు చేసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. సాధారణ ఎన్నికలతో పాటు పట్టభద్ర ఎన్నికల్లో చదువుకున్న వారే నిర్లిప్తంగా ఉండడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తప్ప మరోటి కాదు. శాసన నిర్మాణంలో శాసనసభ, శాసనమండలి కూడా విస్తృత అధికారాలు ఉంటాయి. ఒక బిల్లు శాసనంగా రూపు దిద్దుకోవాలి అంటే శాసనసభలో పాసైన బిల్లు శాసన మండలిలో కూడా పాస్ కావలసి ఉంటుంది.

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు రాజధానుల విషయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును, శాసన మండలిలో ప్రతిపక్షం నిలువరించిన ఘటన ప్రజాస్వామ్యంలో శాసనమండలి అధికారాలను మరొక్కసారి స్పష్టం చేసింది. అయితే అన్ని రాష్ట్రాలలోనూ శాసనమండలి వ్యవస్థ లేదు. తెలంగాణ రాష్ట్ర శాసన మండలికి పట్టభద్రుల ద్వారా గతంలో ఎన్నికైన రెండు స్థానాలకుగాను పదవీకాలం ముగియడంతో రాష్ట్రంలో మరొక్కసారి ఎన్నికల కోలాహలం మొదలయింది. గతంలో బిజెపి గెలుపొందిన ఉమ్మడి మహబూబ్‌నగర్- హైదరాబాద్- రంగారెడ్డి, అధికార తెరాస గెలుపొందిన నల్గొండ- వరంగల్- ఖమ్మం పట్టభద్రుల నియోజక వర్గానికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. రాజకీయ పక్షాలు అప్పుడే సన్నాహ కాలు మొదలు పెట్టాయి. ఓటు నమోదుకై విస్తృతంగా ఔట్ రీచ్ కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో రాజకీయ వాతావరణం ఏర్పడింది. పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల పక్రియ ఓటరు నమోదు కార్యక్రమంతో మొదలవుతుంది. 2017 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఓటు నమోదుకు అర్హులు. సాధారణ ఎన్నికల వలె కాకుండా పట్టభద్రుల నియోజకవర్గంలో ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

సాధారణ ఎన్నికలతో పోలిస్తే ఈ పట్టభద్రుల ఎన్నికలకు పెద్దగా ప్రాముఖ్యత లేకపోయినా ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాయి. ఉన్నత విద్యను అభ్యసించిన విద్యాధికులు ప్రభుత్వం విధానాలను, వారు ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరును విశ్లేషించి తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. అందువల్ల పట్టభద్రుల ఎన్నికలు ప్రభుత్వ పరిపాలనకు రెఫరెండంగా పరిగణించబడతాయి. విజ్ఞులైన పట్టభద్రులు తమ నిర్ణయాన్ని ఓటు రూపంలో తెలియపరుస్తారు.ఇంతటి ప్రాముఖ్యత కలిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనడానికి ఎందుకోగాని డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు పెద్దగా ఆసక్తి కనబరచడం లేదు. ఇందుకు గత సంవత్సరం జరిగిన నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్- మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలే ప్రత్యక్ష ఉదాహరణ. ఆ ఎన్నికల్లో చాలా వరకు పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి ఆసక్తి చూపలేదు. ఈ అనుభవాల దృష్ట్యా ప్రతి ఒక్క పట్టభద్రుడు విధిగా తమ ఓటును నమోదు చేయించి, ఓటేసేందుకు సిద్ధంగా ఉండాలి. ఓటు అనే తమ కర్తవ్యాన్ని నిర్వహించాలి. అయితే కరోనా మహమ్మారి సమస్య ఇంకా సమసిపోనందున దాని ప్రభావం ఓటరు నమోదుపై లేకుండా చూసుకోవాలి.

దుబ్బాక ప్రచారంపై నజర్

పెయిడ్ ఆర్టికల్స్‌పైనా దృష్టి

రిటర్నింగ్ అధికారి చెన్నయ్య వెల్లడి

సిద్దిపేట,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): త్వరలో జరుగనున్న దుబ్బాక శాసనసభ ఉప ఎన్నికలో నిర్వహించే ప్రచార కార్యక్రమాలకు సంబంధించి అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ప్రసారం చేసే వీడియో అడ్వటైజ్‌మెంట్లకు, బహిరంగ ప్రదేశాల్లో వీడియో విజువల్ ప్రదర్శనకు ముందస్తుగా జిల్లా మీడియా సర్టిఫికేట్ అండ్ మానిటరింగ్ కమిటీ నుంచి అనుమతులు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి చెన్నయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి వివిధ వార్తపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే పెయిడ్ న్యూస్ గుర్తింపునకు ఎంసీఎంసీ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీ ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాల్లో ప్రసారమయ్యే కథనాలను పరిశీలించి అతిక్రమణలు జరిగితే తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యే అన్ని రకాల రాజకీయ ప్రచార ప్రకటనలను ఎంసీఎంసీ కమిటీచే ముందస్తుగా అనుమతి పొందాలన్నారు. అదేవిధంగా పోలింగ్ రోజు, ముందు రోజు ప్రచురితమయ్యే ప్రింట్ మీడియా ప్రకటనలకు కూడా అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. దుబ్బాక అసెంబ్లీ స్థానం కు పోటీచేసే అభ్యర్థులకు మాత్రమే జిల్లా ఎంసీఎంసీ కమిటీచే రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి జారీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గుర్తిం పు పొందిన రాజకీయ పార్టీలు, రిజిస్టర్ అయిన రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబంధించి రాష్ట్ర స్థాయి ఎంసీఎంసీ కమిటీకి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులు జిల్లా ఎంసీఎంసీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన అభ్యర్తులపై చర్యలు తీసుకుంటామన్నారు.

నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన అంకిరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చోట్ల పంట పొలాలు దెబ్బతిన్నాయి. జిల్లాలోని చంద్రుగొండ మండలంలో భారీ వర్షాలకుకు నీట మునిగిన పంట పొలాలను జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి పరిశీలించారు. రైతులతో మాట్లాటి ధైర్యం కల్పించారు. వర్షం కారణంగా రామవరం గ్రామంలో చెట్టు నేలకొరిగింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో సింగరేణి రెస్క్యూ సిబ్బంది సహాయ చర్యలను చేపట్టింది.

తమిళనాడు సీఎంకు మాతృవియోగం

తమిళనాడు సిఎం పళనిస్వామి మాతృమూర్తి భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన నేతలు

చెన్నై, అక్టోబర్ 13: తమిళనాడు ముఖ్యమంత్రి యడప్పాడి పలనీస్వామి మాతృమూర్తి థవాసే అమ్మల్ (93) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో గుండెపోటుకు గురైన ఆమెను కుటుంబీకులు సెలంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు తెలిపారు. తల్లి అంత్యక్రియలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి పలనీస్వామి ఇప్పటికే సేలంకు చేరుకున్నారు. సేలం జిల్లా సిలువంపాలయంలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. రాష్ట్ర మంతులు. ఎమ్మెల్యేలు పలువురు ఏఐఏడీఎంకే ముఖ్యనాయకులు అమ్మల్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఎంను పరామర్శించి అమ్మల్ మృతికి సంతాపం తెలిపారు.

కాకినాడ వద్ద తీరం దాటిన వాయుగుండం

-తీరం వెంబడి 65 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు

కాకినాడ,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): ఏపీని వణికిస్తున్న తీవ్ర వాయుగుండం అనుకున్నట్టే ఈ ఉదయం విశాఖపట్టణం, నర్సాపూర్ మధ్య కాకినాడ సమీపంలో తీరం దాటింది. గంటకు 17 కిలోమీటర్ల వేగంతో తీరంవైపు దూసుకొచ్చిన వాయుగుండం కాకినాడ సమీపంలో భూభాగాన్ని తాకినట్టు అధికారులు తెలిపారు. తీరం దాటిన అనంతరం ఇది తొలుత వాయుగుండంగా,ఆ తర్వాత అల్పపీడనంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం తీరం వెంబడి 65 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి.ఫలితంగా ఏపీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందు జాగ్రత్త చర్యలో భాగంగా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.వాయుగుండం ప్రభావంతో కోస్తా,తెలంగాణ, మహారాష్ట్రలోని విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల్లోనూ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది.

ఓటేయడంలో విద్యావంతుల్లోనే నిర్లక్ష్యం ఎక్కువ

ఓటు నమోదు.. వినియోగంలో వెనుకబడ్డ పట్టభద్రులు

హైదరాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): సాధారణ ఎన్నికల్లో ఓటింగ్ సరళిని పరిశీలిస్తే..విద్యావంతులే ఓటు వేయడంలో వెనకంజలో ఉంటున్నారు. ఎన్నికల రోజు సెలవు ఉన్నా ఓటు వేయడానికి విద్యావంతులు ముందుకు రాకపోవడం చూస్తున్నారు. ఇదే క్రమంలో పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఓటు వేయడానిక గ్రాడ్యుయేట్లు ముందుకు రావడంలేదు. గత ఎన్నికల గణాంకాలను పరిశీలిస్తే ఇది తెలుస్తుంది. అంతే గాకుండా ఓటు నమోదు చేసుకోవడంలోనూ వారు నిర్లక్ష్యంగా ఉండడం ఇందుకు కారణంగా చూడాలి.

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సరళిని పరిశీలిస్తే ప్రతి ఎన్నికల్లో ఓటింగ్ శాతం 70కి మించడం లేదు. అనివార్య కారణాల రీత్యా ఓటు వేయలేకపోతున్నవారు కేవలం 5 శాతం లోపు మాత్రమే ఉండగా, మిగిలిన వారు ఓటు వేయడం విషయంలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఇలా ఓటు హక్కు నిర్లక్ష్యం చేస్తున్న వారిలో విద్యాధికులే అధికం. 2015లో జరిగిన నల్గొండ- వరంగల్- ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల్లో కేవలం 53 శాతం మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు మాత్రమే తమ హక్కును వినియోగించుకోగా, నియోజకవర్గ ఎన్నికల్లో అత్యల్పంగా కేవలం 38 శాతం మంది పట్టభద్రులు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత సంవత్సరం జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ -కరీంనగర్ -నిజామాబాద్-మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం 59 గా నమోదయింది. ఈ గణాంకాలు పట్టభద్రులు ఓటు హక్కును ఎంతగా నిర్లక్ష్యం చేస్తున్నారో అనడానికి ప్రత్యక్ష తార్కాణాలు. ఓటరుగా నమోదు చేసుకున్న వారిలో సరాసరి 50 శాతం కంటే ఎక్కువ మంది పట్టభద్రులు ఎన్నికలకు దూరంగా ఉండడం అత్యంత గర్హనీయమైన అంశం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. దీనిపై విజ్ఞులైన పట్టభద్ర ఓటర్లు పునరాలోచించవలసిన అవసరం ఉన్నది. ఉన్నత విద్యను అభ్యసించిన మేధావి వర్గంగా ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడవలసిన బాధ్యత మేధావి వర్గంగా పట్టభద్రులపై ఉంటుంది.పట్టభద్రుల సమస్యలు తెలియజేసేందుకు వారి తరపున ఒక ప్రతినిధిని చట్ట సభలకు పంపించడానికే ఈ నియోజకవర్గాలు ఏర్పాటు చేయబడ్డాయి. దాని నుండి పట్టభద్రులు దూరం జరిగితే వీటికి అర్థం ఉండదు. ఈ గణాంకాలు పట్టభద్రులు ఓటు హక్కు ను ఎంతగా నిర్లక్ష్యం చేస్తున్నారో అనడానికి ప్రత్యక్ష తార్కాణాలు. అక్షరాస్యత తక్కువగా ఉంటున్న పల్లెల్లో ఎక్కువ శాతం మంది ఓటు హక్కు వినియోగించుకుంటుండగా, ప్రపంచ ప్రఖ్యాత నగరంగా పేరు గాంచిన హైదరాబాద్‌లో ఓటింగ్ శాతంలో ఎప్పుడూ వెనకబడే ఉంటున్నాం. భారత శాసన వ్యవస్థలో ఆయా రాష్ట్రాల శాసనసభకు ప్రత్యక్ష విధానం ద్వారా ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రాతినిధ్యం వహించగా, శాసనమండలికి గవర్నర్ కోటా, స్థానిక సంస్థల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులు, ఉపాధ్యాయుల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులు, పట్టభద్రుల నియోజక వర్గాల ప్రతినిధులు, శాసనసభలోని సభ్యుల ద్వారా ఎన్నిక చేయబడిన ప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తారు. అయితే ఆ సమయంలో ఎన్నికల సంఘం ఓటరు నమోదు కార్యక్రమానికి విస్తృత ప్రాచుర్యం కల్పించలేక పోయింది. ఓటు నమోదుపై అవగాహన కల్పించలేకపోయింది. రాజకీయ పక్షాలు కూడా ఓటు నమోదుపై పెద్దగా ఆసక్తి కనబరచలేదు. దాంతో ఎక్కువ మొత్తంలో పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోలేదు. కానీ ప్రస్తుత ఎన్నికల్లో ఆ సమస్య లేదు. రాజకీయ పార్టీల చైతన్య కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. క్షేత్రస్థాయి నుండే ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుండడంతో ఈ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఓటు నమోదు చేసుకోవడం మాత్రమే కాదు ఓటు హక్కును వినియోగించుకోవడం కూడా మన బాధ్యత. అయితే ఈ హక్కును వినియోగించుకోవడంలో పట్టభద్రుల నిర్లక్ష్యం విస్మయాన్ని కలిగిస్తోంది. ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యమైన చర్యకాదు.

గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలపై నేతల నజర్

నవంబర్ లేదా డిసెంబర్‌లో ఎన్నికలకు ఛాన్స్
అభివృద్ధి పనులతో ప్రజలను ఆకట్టుకునేలా ఫోకస్
నగర మంత్రులు, ఎమ్మెల్యేలపై బాధ్యత

హైదరాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికలు నవంబర్‌లోనే జరుగుతాయని మంత్రి కెటిఆర్ చెప్పడం...నవంబర్, డిసెంబర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల కమిషనర్ పార్థసారథి ప్రకటించడంతో గ్రేటర్‌లో ఎన్నికల వేడి క్రమంగా రాజుకుంటోంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే పక్రియ మొదలు పెట్టింది. వచ్చే నెల లేదా డిసెంబర్‌లో గ్రేటర్ సమరానికి ముహూర్తం కుదరనుందని తెలుస్తోంది. ఈ దశలో నగరంలో అనేక కార్యక్రమాలు సాగుతున్నాయి. నగర అభివృద్ధి లక్ష్యంగా ప్రకటనలు వెలువడుతున్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంపై పెద్ద రచ్చ సాగింది. ఈ క్రమంలో ఎన్నికల్లో మరోసారి సత్తా చాటాలని అధికార టీఆర్ఎస్.. పాగా వేయాలని కాంగ్రెస్, బీజేపీ, బలం పెంచుకోవాలని ఎంఐఎం ఇలా వ్యూహ రచనలో మునిగిపోయాయి. 150 డివిజన్లు ఉన్న గ్రేటర్‌లో ప్రస్తుతంలో టిఆర్ఎస్‌కు 99 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఈసారి సెంచరీ కొట్టి మరింతగా దూసుకెళ్లాలని అధికార పార్టీ అన్ని వైపుల నుంచి మోహరిస్తోంది. ఈ క్రమంలో నగరంలో ఉన్న మంత్రులు, డిప్యూటి స్పీకర్‌తో పాటు, ఎమ్మెల్యేలపై భారం పడింది. ఎవిరి పరిధిలో వారు గెలుపు బాట వేసేలా చర్యలకు దిగారు. ఇప్పటినుంచే ప్రజలను ప్రసన్నం చేసుకునేలా కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో నలుగురు మంత్రులు ఉన్నారు. తలసాని శ్రీనివాసయాదవ్, మహమూద్ అలీ, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిలకు ఈ ఎన్నికలు పెద్ద పరీక్ష కానున్నాయి. వీరికి తోడు డిప్యూటి స్పీకర్ ÷- పద్మారావుకు కూడా ఇవి పరీక్షే కానున్నాయి. వీరంతా జట్టుగా పార్టీని గెలుపు తీరాలకు చేర్చే బాధ్యత ఉంది. ఇప్పటికే 18 నియోజకవర్గాలకు ఇంఛార్జ్‌లను నియమించి ఆరా తీస్తున్నారు. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాల్లో బాధ్యతంతా మంత్రులదే అని సీఎం కేసీఆర్ తేల్చిచెప్పారు. దాంతో జిల్లాల్లోని మంత్రులు చాలా కష్టపడ్డారు. గ్రేటర్‌లో పార్టీ పరిస్థితిపై అంతర్గతంగా సర్వేలు నిర్వహించిన టీఆర్ఎస్ ఫలితాలు సానుకూలంగా ఉన్నాయని కెసిఆర్ స్వయంగా ప్రకటించారు. అయినా వీటిని ఆసామాషీగా తీసుకోవద్దని కెటిఆర్ భావిస్తున్నారు. టికెట్ల పంపిణీ మొదలు.. డివిజన్లలో సమస్యలు... ఇతర అంశాలపై క్షేత్రస్థాయి నుంచి సమాచారం సేకరిస్తోంది. వీటిల్లో ఎలాంటి లోటుపాట్లు ఉన్నా.. వాటిని అధిగమించి పార్టీకి సానుకూల వాతావరణం నెలకొల్పాల్సిన బాధ్యత మంత్రులకు అప్పగించారు. ఈ ఎన్నికల్లో ఏ మాత్రం తేడా వచ్చినా.. పార్టీ అంచనాలను అందుకోలేక పోయినా అది మంత్రుల పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుందని పార్టీలో ప్రచారం సాగుతోంది. అందుకే మంత్రులు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో ఉంటున్నారు. ఈ మేరకు ఇప్పటి నుంచే వారు ఎన్నికల వ్యూహ రచనలో తలమునకలయ్యారు. ఆ మధ్య టీఆర్ఎస్ కార్పొరేటర్లతో మంత్రి కేటీఆర్ సమావేశం నిర్వహించారు. 15 మంది కార్పొరేటర్ల పనితీరు బాగోలేదని చెప్పారు. క్షేత్రస్థాయి సర్వే తర్వాత చాలా మంది కార్పొరేటర్లపై జనాల్లో వ్యతిరేకత ఉన్నట్టు నిర్ణయానికి వచ్చారు. దీనికితోడు కొత్తవారికి కూడా అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులను అనుకూలంగా మలుచుకునేందుకు మంత్రులు పోరాడుతున్నారు. ఇదే సమయంలో కార్పొరేటర్‌గా గెలిచే సత్తా ఉన్న అనుయాయుల జాబితాతాను కూడా సిద్ధం చేసుకుంటున్నారని సమాచారం. ఫలానా వారయితేనే గెలుస్తారని, వారికి ఇస్తే తాము గెలిపిస్తామన్న సమాచారం సిద్ధం చేసుకుంటున్నారు. మొత్తంగా ఈ ఎన్నికలు మంత్రులకు సవాల్ కానున్నాయి. అలాగే మంత్రి కెటిఆర్ కూడా సవాల్‌గా తీసుకుని వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. వివిధ ప్రాంతాల్లో అభివీద్ధి పనులపై ఫోకస్ పెట్టి నగర ప్రజలను ఆకట్టుకునే యత్నాల్లో ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో చెల్లని ఉత్తమ్..దుబ్బాకలో చెల్లుతారా

నిజామాబాద్ ఫలితమే దుబ్బాకలోనూ వస్తుంది
-మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): ఉమ్మడి నిజామబాద్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించిందని, దుబ్బాక ఉపఎన్నికలో కూడా ఇవే ఫలితాలొస్తాయని మంత్రి హరీశ్ రావు అన్నారు. మెదక్ జిల్లా చేగుంట వైస్ ఎంపీపీ, బీజేపీ నేత రామచంద్రం మంత్రి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. నిజామాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల డిపాజిట్లు గల్లంతయ్యాయని చెప్పారు. రేపు జరిగే దుబ్బాక ఉప ఎన్నికల్లో కూడా ఇదే జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఫలితాలతో కాంగ్రెస్, బీజేపీల గోబెల్స్ ప్రచారాలు, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు అబద్దాలని రుజువయ్యాయని చెప్పారు. మొన్న హుజూర్ నగర్, నేడు నిజామాబాద్, రేపు దుబ్బాక, ఎల్లుండి జీహెచ్ఎంసీ.. ఎన్నిక ఏదైనా గెలుపు టీఆర్ఎస్ పార్టీదే అన్నారు. ఇదిలావుంటే తెలంగాణలో అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ అడ్డుపడుతోందని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. హుజూర్‌నగర్ సీటును గెలిపించలేని టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి దుబ్బాక సీటు గెలిపిస్తారా? అంటూ హరీశ్‌రావు సెటైరేశారు. హుజూర్‌నగర్‌లో చెల్లని ఉత్తమ్ మాట దుబ్బాకలో చెల్లుతుందా? అని మంత్రి ప్రశ్నించారు. 'దుబ్బాకలో కాంగ్రెస్, బీజేపీకి డిపాజిట్లు రావు. కాంగ్రెస్, బీజేపీ నేతలు మైకుల ముందే టైగర్లు. మేం ఏం చేశామో వంద చెబుతాం.. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఒక్కటైనా చెప్పగలరా?. కాంగ్రెస్, బీజేపీ నేతలు తొండి మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.

రైతు వేదికలను పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట,అక్టోబర్13(ఆర్ఎన్ఎ):: జిల్లాలోని మర్కుక్ మండలం ఎర్రవల్లి, గంగాపూర్-యూసుఫ్ ఖాన్ పల్లి గ్రామాల్లో నిర్మిస్తున్న రైతువేదికలను జిల్లా కలెక్టర్ వెంకట్రామ్ రెడ్డి సోమవారం పరిశీలించారు. రైతువేదిక నిర్మాణం తుదిదశకు చేరుకోవడంతో అధికారులతో మాట్లాడారు. చుట్టూ పచ్చదనం సంతరించుకునే విధంగా మొక్కలు నాటించాలని సూచించారు. పనుల ప్రగతిని అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు కలెక్టర్‌కు వివరించగా పలు సూచనలు చేశారు.

పరీక్ష రాయలేని నీట్ అభ్యర్థులకు శుభవార్త

-14న మరో పరీక్ష నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి కారణంగా ఇటీవల నిర్వహించిన నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్ష రాయలేకపోయిన అభ్యర్థుల కోసం.. ఈ నెల 14న మరో పరీక్ష నిర్వహించేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. ఈ నెల 14న పరీక్షలు నిర్వహించి, 16న ఫలితాలు విడుదల చేయాలని నీట్ పరీక్షలు నిర్వహిస్తున్న సీబీఎస్ఈ బోర్డును ఆదేశించింది. కరోనా మహమ్మారి కారణంగా కొంతమంది అభ్యర్థులు ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్ష రాయలేకపోయారు. కరోనా బారినపడినవారు, కంటైన్‌మెంట్ జోన్‌ల పరిధిలో ఉన్నవారు నీట్ పరీక్ష రాసేందుకు రావద్దని అప్పట్లో సీబీఎస్ఈ సూచించింది. వారందరికీ మరోసారి పరీక్షల నిర్వహిస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించింది. దాంతో కొవిడ్ బారినపడిన అభ్యర్థులతోపాటు, కంటైన్‌మెంట్ జోన్‌లకు చెందిన అభ్యర్థులు నీట్ పరీక్షలు రాయలేదు. వారందరికీ పరీక్షలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఎస్ఈ కోరడంతో సుప్రీంకోర్టు అందుకు అనుమతించింది.

శ

ఏకాంతంగానే శ్రీవారి బ్రహ్మోత్సవాలు

సాలకట్ల బ్రహ్మోత్సవాల మాదిరిగానే నిర్వహణ
కరోనా ఉధృతి నేపథ్యంలో అధికారులతో చర్చించి నిర్ణయం
టిటిడి ఇవో జవహర్ రెడ్డి వెల్లడి
ఎలా నిర్వహించినా బ్రహ్మోత్సవ వైభవం తగ్గదన్న రమణదీక్షితులు

తిరుమల,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): తిరుమల శ్రీవారి నవరాత్రి ఉత్సవాలను ఏకాంతంగా నిర్వహించాలని నిర్ణయించామని ఈవో జవహర్‌రెడ్డి తెలిపారు. వీటి నిర్వహణపై ప్రభుత్వ, పోలీస్ అధికారులతో చర్చించినట్లు వెల్లడించారు. కోవిడ్ ఉధృతి తగ్గని నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించిన విధంగానే నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈవోగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో ఆలయంలోని అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించానని... పూర్తి అవగాహణ వచ్చిన అనంతరం భక్తులకు మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని జవహర్ రెడ్డి పేర్కొన్నారు. ఇదిలావుంటే అధిక మాసం సందర్భంగా ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు వచ్చాయని శ్రీవారి ఆలయ గౌరవ ప్రధాన అర్చకులు ఏవీ రమణ దీక్షితులు తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలు, అలంకార ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ధ్వజారోహణం, ధ్వజ అవరోహణం వైదిక కార్యక్రమాలు మినహా మిగిలిన అన్ని కార్యక్రమాలు నవరాత్రి ఉత్సవాల్లో వైభవంగా సాగుతాయని తెలిపారు. మహారథం మినహా మిగిలిన అన్ని వాహన సేవలు నవరాత్రి ఉత్సవాల్లో జరుగుతాయని ఆయన చెప్పారు. మహా రథంకు బదులుగా స్వర్ణరథోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. విశేషమైన ఆరాధనలు, లోక క్షేమం కోసం జరిగే హోమాలు, రెట్టింపు దిట్టంతో జరిగే నైవేద్యాలు, విశేష తీరు ఆభరణాల అలంకరణలు కూడా నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఉంటాయని తెలిపారు. కోవిడ్-19 నిబంధనలు పాటిస్తూ భక్తుల క్షేమార్థం నవరాత్రి బ్రహ్మోత్సవాలను ఆలయంలో ఏకాంతంగా నిర్వహించాలని టీటీడీ నిర్ణయం తీసుకుందన్నారు. మాడ వీధుల్లో జరిగినా...ఏకాంతంగా జరిగినా స్వామి వారి వైభోగమే వైభోగమని పేర్కొన్నారు. స్వామి వారు భూలోకానికి విచ్చేసిన ముహూర్తాన్ని పండుగగా నిర్వహించే ఉత్సవమే బ్రహ్మోత్సవమని అన్నారు. స్వామి వారి సంకల్పంతో ఏకాంతంగా నిర్వహించుకోవలని నిర్ణయించుకున్నారని...అందుకే శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఏకాంతంగా నిర్వహిస్తున్నారని వెల్లడించారు. తన వయ్యసు రీత్యా ఎక్కువ బయట తిరగరాదని వైద్యులు సూచించారని...అందుకే ఎక్కువగా బయటకు రావడం లేదని రమణ దీక్షితులు తెలిపారు.

వ్యవసాయ బిల్లులు ఉపసంహరించాలి: శైలజానాథ్

అనంతపురం,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): వ్యవసాయ బిల్లులను నరేంద్ర మోదీ సర్కారు ఉపసంహరించు కోవాలని ఏపీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ కార్పొరేట్ కంపెనీలకు దేశ వనరులను దోచి పెడుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవసాయ బిల్లులు ప్రవేశపెట్టి రైతుల గొంతు కోసినట్లు చేసిందన్నారు. జగన్ సర్కారు వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే పనిని ఉపసంహరించుకోవాలన్నారు. వీరిద్దరికీ ఏమైంది.. రైతులపై పడ్డారని వ్యాఖ్యానించారు. వీరిద్దరూ స్నేహితులా.. అన్నదమ్ములా..అని ప్రశ్నించారు. వారిద్దరిని ఒకే ఇంటిలో ఉండే రెండు ద్వారాలుగా అనుకుంటున్నానని తెలిపారు. అదానీలకు, అంబానీలకు రైతులను బానిసలుగా మార్చే కార్యక్రమాన్ని కాంగ్రెస్ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. మాయమాటలతో వారు రైతులతో ఆడుకోవాలనుకుంటున్నారని.. వాటిని రైతులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీని చూసి జగన్ భయపడుతూ వంగివంగి బతుకుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన కానుక ఉచిత విద్యుత్ అని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో మోటార్లకు మీటర్లు బిగింపు కార్యక్రమాన్ని అడ్డుకుంటామని శైలజానాథ్ స్పష్టం చేశారు.

నీటి పరీక్షలకు వినూత్న పరిష్కారాన్ని కనుగొన్న హర్యానా సర్కారు

ఢిల్లీ అక్టోబర్ 13: పరిశుభ్రమైన, సురక్షితమైన నీరు అన్నది ప్రజారోగ్యానికి అత్యవసరం, అందుకే నిత్యం నీటిని పరీక్షించి సరఫరా చేయడం తప్పనిసరి అని ప్రభుత్వం నిశ్చయించింది. అందుకోసమే ఇంటింటికీ 2024నాటికి కుళాయి నీరు ఇవ్వాలన్నది జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జల జీవన్ మిషన్ లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు సంబంధించిన పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నీటి నాణ్యత, పర్యవేక్షణ మిషన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నది. నీటి పరీక్షల అవసరం ఎంత ఉన్నదో గుర్తించి, హర్యానా ప్రభుత్వం అత్యాధునిక మొబైల్ వాటర్ టెస్టింగ్ వ్యాన్‌ను ప్రారంభించింది. ఇందులో అనలైజర్లు, సెన్సార్,ప?రోబ్స్ , నీటి పరీక్షలకు అవసర మైన పరికరాలతో కూడిన బహుళ పారావి ఽతి వ్యవస్థ ఉంటుంది. హర్యానా రాష్ట్రంలో నీరు ఫ్లోరైడ్, నైట్రేట్, ఇనుము, క్షారత వంటి మొత్తం పదార్థాలు కరిగి ఘనమైన (టోటల్లీ డిసాల్వ్డ్ సాలిడ్స్ -టిడిఎస్) వల్ల ప్రభావితమవుతుంది. మొబైల్ వాటర్ టెస్టింగ్ లాబ్ వ్యాన్ లో అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన పరికరాలు ఉంటాయి. ప్రాంతాన్ని గుర్తించేందుకు జిపిఎస్ ట్రాకర్, విశ్లేషించిన శాంపుల్ డాటాను పవర్ బ్యాక్ అప్‌తో కూడి జిపిఆర్ ఎస్ ,3జి అనుసంధానిత కేంద్రీకృత పిహెచ్ ఇడి సర్వర్ ద్వారా పంపుతారు. అక్కడికక్కడే రికార్డింగ్ చేసి, ఫలితాలను స్మార్ట్ ఫోన్ లేక అటువంటి పరికరాల ద్వారా వెబ్ ఆధారిత కేంద్ర సర్వర్‌కు నేరుగా పంపే సామర్థ్యం కలిగి ఉంది. పూర్తిగా యాంత్రి కమైన సెన్సార్ ఆధారిత విశ్లేషణ కలిగి ఉంది. ఇది కేంద్రీకృత సాఫ్ట్ వేర్ ఆధీనంలో ఉంటుంది. విశ్లేషణ పూర్తి అయిన తక్షణమే మొబైల్ వ్యాన్‌లో ఉన్న ఎల్ ఇడి డిస్ప్లే యూనిట్ ఫలితాలను చూపుతుంది.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కలెక్టర్...

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం బండపల్లి గ్రామం లో ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని మంగళవారం జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ కు ఆలయ అర్చకులు శ్రీకాంత చార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అర్చనలు, అభిషేకాలు చేశారు, ప్రహ్లాద పర్వతంపై స్వామివారి ఆలయ ఉండడంతో కలెక్టర్ ఆలయాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ కృష్ణ భాస్కర్, స్థానిక తాసిల్దార్ నరేష్ ను గ్రామ సర్పంచి న్యాత విజయ జార్జ్ శాలువాలతో సన్మానించారు,

దుబ్బాకలో టీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు

సిద్దిపేట, అక్టోబర్ 13: దుబ్బాక నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీకి అనూహ్య మద్దతు పెరుగుతోంది. కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీల నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారు. తాజాగా రాయపోల్ మండలానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాల్‌లక్ష్మీ, దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు సురేశ్‌తో పాటు మరో 200 మంది కార్యకర్తలు మంత్రి హరీష్‌రావు సమక్షంలో టీఆర్?స్ పార్టీలో చేరారు. వీరందరికి మంత్రి హరీష్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఇచ్చే పెన్షన్ల విషయంలో బీజేపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేంద్రం పెన్షన్లు ఎంత ఇస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. రూ. 200ల పెన్షన్ నుంచి రూ. 2 వేల పెన్షన్‌కు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పెన్షన్లకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏడాది రూ. 11,700,20 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. కేంద్రం కేవలం రూ. 210 కోట్లు మాత్రమే ఇస్తుందన్నారు. పప్పులో చిటికెడు ఉప్పు వేసి పప్పు మొత్తం తానే చేశానని అన్నట్టు ఈ బీజేపీ నాయకుల కథ ఉందన్నారు. దుబ్బాక ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి సుజాతను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి హరీష్‌రావు విజ్ఞప్తి చేశారు. దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. కొత్త వ్యవసాయ చట్టంతో రైతులకు బీజేపీ ఇబ్బందులు పెడుతుంన్నారు. నిన్న నిజామాబాద్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతు అయింది.. రేపు దుబ్బాకలో కూడా అదే జరుగుతుందని హరీష్ రావు స్పష్టం చేశారు.

దుబ్బాకలో బిజెపి నుంచి టిఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి హరీష్ రావు

వాయుగుండం ప్రభావం: విశాఖ తీరానికి కొట్టుకొచ్చిన భారీ నౌక

అమరావతి, అక్టోబర్ 13 : విశాఖ తెన్నేటి పార్క్ సమీపంలో భారీ నౌక ఒడ్డుకు కొట్టుకు వచ్చింది. వాయుగుండం ప్రభావంతో గత రాత్రి సముద్రంలో గాలుల తాకిడికి ఈ నౌక ఒడ్డుకు కొట్టుకు వచ్చినట్లు తెలుస్తుంది. విషయం తెలిసిన నగరవాసులు భారీ నౌకను ఆసక్తిగా చూస్తున్నారు. వాయుగుండం ప్రభావంతో గత రాత్రి గాలితీవ్రత ఎక్కువగా ఉండటంతో నౌక ఒడ్డుకు కొట్టుకుని వచ్చిన నౌక? పార్క్ సమీపంలోని రాళ్లలో చిక్కుకుంది. అర్ధరాత్రి సమయంలో ఇసుక తిన్నుల మధ్య చిక్కుకోగా.. నౌకలో ఉన్న 15 మంది సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. యాంకర్లు రెండూ ధ్వంసం కావడంతో సమస్య తలెత్తినట్లు అధికారులు చెబుతున్నారు.విషయం తెలుసుకున్న నేవీ అధికారులు, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని నౌకను బయటకు తీసేందుకు సహాయక చర్యలు చేపట్టారు. మరోవైపు, బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. హైదరబాద్‌లో పలు చోట్ల అర్ధరాత్రి నుంచి వర్షం పడుతోంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోంది. పశ్చిమ వాయవ్య దిశగా పయనించి ఇవాళ తీరం దాటేశాం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. విశాఖ-నరసాపురం మధ్య కాకినాడ సమీపంలో తీరందాటే అవకాశం ఉన్నట్లు తెలిపింది. తీరం వెంబడి గంటకు 55-75 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.



ఫారూక్ వ్యాఖ్యలు ముమ్మాటికీ దేశద్రోహమే

చైనా జోక్యంతో 370ని పునరుద్ధరిస్తారా
మండిపడ్డ బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా

న్యూఢిల్లీ,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): చైనా మద్దతుతో జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరించబడుతుందని తాను భావిస్తున్నానన్న ఫరూక్ అబ్దుల్లా ప్రకటనపై భారతీయ జనతా పార్టీ మండిపడింది. ఆయన వ్యాఖ్యలు ముమ్మాటికీ దేశద్రోహం కిందకే వస్తాయని బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర అన్నారు. ఫరూక్ అబ్దుల్లా చైనా విస్తరణవాద ఆలోచనను సమర్థించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఆదివారం తనను కలిసిన మీడియాతో ఫరూక్ అబ్దుల్లా మాట్లాడుతూ.. చైనా మద్దతుతో జమ్ముకశ్మీర్‌లో 370 ఆర్టికల్‌ను పునరుద్ధరించ బడుతుందని తాను భావిస్తున్నట్లు చెప్పారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ.. ఫరూక్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. అలా మాట్లాడటం ముమ్మాటికీ దేశద్రోహమే అని పేర్కొన్నది. పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న ఫరూక్ అబ్దుల్లా చైనా మద్దతు తీసుకుంటామని మీడియాతో చెప్పడం పూర్తిగా అభ్యంతరకరం అని, ఆర్టికల్ 370 ని రద్దుచేయడం చైనాను కలవరపరిచిందని, చైనా విస్తరణవాద ఆలోచనను సమర్థించేందుకు ప్రయత్నిం చారని సంబిత్ పాత్ర ఆరోపించారు. ఆయ న ప్రకటన తన మనస్తత్వాన్ని ప్రతిబిం బిస్తుందని ఆయన దుయ్యబట్టారు. 'దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నించడం, దేశ స్వాత ంత్ర్యాన్ని ప్రశ్నించడం, ఒక ఎంపీకి సరిపో తుందా? ఇవి దేశ వ్యతిరేక విషయాలు కావా? అదే ఫారూక్ అబ్దుల్లా.. పాకిస్తాన్ గాజులు ధరించి ఉన్నట్లయితే భారత్ పీఓకే ను తీసుకుంటుందని కూడా వ్యాఖ్యలు చేశా రు. ఫరుక్ అబ్దుల్లా ఇలాంటి వ్యాఖ్యలు గతంలో చాలా చేశారని చెప్పారు. అంతేకా కుండా, పాకిస్తాన్‌పై భారత్ చేసిన సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులను ప్రశ్నించిన రాహుల్ గాంధీకి ఇప్పుడు ఫరూక్ అబ్దుల్లా చైనా విషయంలో హీరో అయ్యారు' అని సంబిత్ పాత్ర అన్నారు. 'రాహుల్ గాంధీ, ఫరూక్ అబ్దుల్లా ఇద్దరూ ఒకే నాణానికి రెండు వైపులా ఉన్నారు. ఇదే రాహుల్ గాంధీ, కొద్ది రోజుల క్రితం ప్రధాని అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని, భారతదేశం లొంగిపోయి ంది' అని చెప్పారన్నారు. దేశ సార్వభౌవ ాది, కారం, ఐక్యత, సమగ్రతపై రాజీపడటం లేదా ప్రకటనలు చేయడం చాలా విచారకర మని, దేశానికి వ్యతిరేకంగా ఉన్నాయని చెప్పారు.

నాడు కుటుంబం మొత్తానికి ధీమా

నేడు ఇంటి పెద్దకే ధీమా
వైఎస్సార్ బీమా కన్నా చంద్రన్న పథకమే మిన్న
టిడిపి నేత చేజెర్ల వెల్లడి

ఏలూరు,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): పథకం పేరు మార్చి లబ్ధిదారుల సంఖ్య తగ్గించి, 50 సంవత్సరాలు పైబడిన వారికి సహజ మరణానికి పరిహారం లేకుండా చేసిన ఘనత వైఎన్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంకు దక్కుతుందని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి ఎద్దేవా చేసారు. కోవూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయ ంములో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక కుటుంబంలో ఒక వ్యక్తి మరణం ఆ కుటుంబానికి తీరని లోటు. ముఖ్యంగా మరణించిన వ్యక్తి ఆర్జించే వ్యకి అయితే ఆ కుటుంబం తెరుకోలేని కష్టాలలోకి వెళుతుంది? అటువంటి కుటుంబాలకు వెంటనే చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో దేశంలోనే ఎక్కడ లేనివిధంగా మన రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టి అనేక కుటుంబాలను ఆదుకున్నారు? అయితే రాష్ట్రంలో నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా నిలిపివేసి తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. 16 నెలల తరువాత ఈ పథకానికి పేరు మార్చి అనేక నిబంధనలు పెట్టి లబ్ధిదారుల సంఖ్యను తగ్గించారు. చంద్రన్న బీమా 2.13 కోట్ల మందికి వర్తిస్తే వైస్సార్ బీమా 1.5 కోట్ల మందికే వర్తించే విధంగా నిబంధనలు పెట్టారని పేర్కొన్నారు. చంద్రన్న బీమాలో కుటుంభములో ఎంతమంది ఉన్నా అంత మందికి వర్తించేది. అయితే వైస్సార్ బీమాలో కుటుంబ పెద్ద మరణించినప్పుడు మాత్రమే బీమా వర్తిస్తుందని అన్నారు. కుటుంబ పెద్ద మినహా ఎవరు మరణించినా వారికి పరిహారం రాదు? గతంలో 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్య వారు సహజ మరణం పొందితే రూ.2 లక్షలు, 51 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వారు సహజ మరణం పొందితే రూ 30 వేలు పరిహారం ఇచ్చేవారు. నేడు 50 సంవత్సరాల పై బడిన వారు సహజ మరణం పొందితే వారికి ఎటువంటి పరిహారం ఇవ్వడం లేదు?18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల మధ్య వారు ప్రమాదవశాత్తు మరణిస్తే చంద్రన్న బీమాలో అందరికి రూ 5 లక్షలు పరిహారం వచ్చేది నేడు వైస్సార్ బీమాలో 50 సంవత్సరాల లోపు వారికి రూ 5 లక్షలు 50 సంవత్సరాల పై బడిన వారికి రూ 3 లక్షలు గా నిర్ణయించారు?చంద్రన్న బీమాలో ప్రమాదంలో పాక్షిక అంగవైకల్యం చెందితే రూ.3,62,500 వచ్చేది. వైస్సార్ బీమాలో పాక్షిక అంగవైకల్యంకు ఏమి రాకుండా పోయిందని అన్నారు. రేషన్ కార్డుకి సంబంధం లేకుండా నెలకి రూ.15 వేల లోపు ఆదాయం ఉన్న వారందరు చంద్రన్న బీమాకు అర్హులు కాగా వైస్సార్ బీమాలో బియ్యపు కార్డు కలిగిన వారికి అది కూడా కుటుంబ పెద్ద మాత్రమే అర్హులు. చంద్రన్న బీమాలో వక్తి మరణించిన వెంటనే అంత్యక్రియలు కొరకు తక్షణ సాయం రూ. 5 వేలు అందించేవారు.వైస్సార్స్ బీమాలో అదికూడా తీసివేశారు. పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా ఉన్న చంద్రన్న బీమా పథకాన్ని పేరు మార్చి అనేక నిబంధనలు పెట్టి లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా తగ్గించడంతో పాటు అనేక రాయితీలను తొలగించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికయినా చంద్రన్న బీమా పథకం ఏవిధంగా ఉందొ యధాతథంగా కొత్త పథకాన్ని కూడా అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెనుమల్లి శ్రీహరిరెడ్డి, పంతంగి రామారావు, ఒబ్బారెడ్డి మల్లికార్జున రెడ్డి, జొన్నదుల రవికుమార్, మెంటా సంపత్, కావలి ఓంకార్, కలికి సత్యనారాయణ రెడ్డి, కలువాయి చెన్నకృష్ణారెడ్డి, పాలూరు వెంకటేశ్వర్లు, ఇందుపురు మురళీకృష్ణారెడ్డి, శ్రీధర్ నాయుడు, నాసీర్, మహ్మద్, కోటంరెడ్డి సర్వేశ్ రెడ్డి, పూల వెంకటేశ్వర్లు, సోమా గోపాల్, ఇంటూరు విజయ్, నిరంజన్ రెడ్డి, సజ్జ అశోక్, అగ్గి మురళి,మన్నెపల్లి వెంకటేష్,పామంజి వంశీ, కన్నా సురేష్, ప్రదీప్, రవి,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేసిన కోవ లక్ష్మి

కుమ్రం భీం ఆసిఫాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): జిల్లాలోని వాంకిడి, కెరమెరి మండల కేంద్రాల్లో మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఆడబిడ్డలు జరుపుకునే బతుకమ్మ పండుగను పేదింటి ఆడపడుచులు సైతం సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మోతీరాం, జడ్పీటీసీ ద్రుపద, వైస్ ఎంపీపీ కలాం తదితరులు ఉన్నారు.

కమలాకర్ రెడ్డికి కాంగ్రెస్ గాలం

-తోటను కలిసి చర్చించిన రేవంత్

సిద్దిపేట,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): ఇటీవల బీజేపీ పార్టీ నుంచి బహిష్కరించిన కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట కమలాకర్ రెడ్డితో కాంగ్రెస్ ఎంపి మంతనాలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పడానికి ఎంపీ రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం కమలాకర్ ఇంటికి వెళ్లిన రేవంత్ రహస్య మంతనాలు జరిపారు. పార్టీలోకి రావాలని.. కాంగ్రెస్‌లో మంచి భవిష్యత్ ఉంటుందని ఆయనతో ఎంపీ చెప్పారు. ఈ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్.. బీజేపీలో నిబద్ధతతో పని చేసిన నాయకుడు కమలాకర్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. నిరంతరం టీఆర్ఎస్‌పై పోరాటంలో అగ్రస్థానంలో నిలబడ్డ నాయకుడని రేవంత్ తెలిపారు. బీజేపీ పార్టీ జెండాను మోసిన నేతలను కాదని మూడుసార్లు ఒకే వ్యక్తికి అవకాశం ఇవ్వడం దారుణం. టీఆర్ఎస్‌ను ఎదుర్కోవాలంటే యువనాయకులు అవసరం. అందులో భాగంగానే కమలాకర్‌ను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని అడగడానికి వచ్చాను. తప్పు చేసిన వారికి టిక్కెట్ ఇచ్చి పనిచేసిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం దుర్మార్గం. పెళ్లి రోజు నుంచి సావు రోజు దాక వెంబడున్నామని చెప్పిన సొలిపేట రామలింగారెడ్డికి ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు?. తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం చేసి దుర్మార్గులకు మంత్రి పదవులు ఇచ్చింద్రు. మంత్రి హరీష్ రావు పరిస్థితి టీఆర్ఎస్ ప్రభుత్వంలో తీసేసిన తహసీల్దార్ లాగా ఉంది. చెప్పుకుంటూ వెళ్తే కేసీఆర్ ఇచ్చిన అన్ని హామీలు తుంగలో తొక్కిండు.

కల్వకుంట్ల కుటుంబానికి గుణపాఠం చెప్పాలంటే మనమంతా ఏకం కావాలి. టీఆర్ఎస్ పార్టీలో కండువా కప్పుకున్న రోజు పండుగ.. తర్వాత దండుగే' అని రేవంత్ వ్యాఖ్యానించారు.

రైతు పక్షపాతిగా సిఎం కెసిఆర్ నిర్ణయాలు

ధాన్యం కొనుగోళ్లకు పక్కాగా ఏర్పాట్లు
సన్నాహక సమావేశంలో మంత్రి గంగుల

కరీంనగర్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ప్రభుత్వం ఆది నుంచి రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్నదని అందుకే ధాన్యం కొనుగోళ్లలో తక్షణ చర్యలకు సిఎం కెసిఆర్ ఆదేశించారని పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఈ సారి మరింత పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లను చేపడుతున్నది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో కొనుగోళ్లు జరుపుతామని మంత్రి గంగుల స్పష్టం చేశారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లపై జరిగిన సన్నాహక సమావేశానికి మంత్రి గంగుల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తేమ 17 శాతం లోపు ఉండాలని అన్నారు. కరీంనగర్ జిల్లాలో 4.0 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో 352 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు గన్నీ బ్యాగ్స్, టార్పాలిన్లు అవసరం అయినన్ని అందుబాటులో ఉంచుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి ఒక కేంద్రాన్ని, పెద్ద గ్రామాలకు రెండు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొనుగోళ్లను పర్యవేక్షించేందుకు ప్రతి కేంద్రానికి ఒక అధికారిని, ప్రతి ఐదు కేంద్రాలకు ఒక నోడల్ అధికారిని నియమిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోళ్లు జరిగినన్ని రోజులు అధికారులు, ప్రజా ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కోరారు. సమావేశంలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, టీస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

యాసంగి సాగు ప్రణాళిక సిద్ధం చేయాలి

-వ్యవసాయశాఖ అధికారులతో మంత్రి సమీక్ష

హైదరాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో యాసంగి సాగుపై ప్రణాళిక సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులను ఆ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశించారు. యాసంగి సాగుపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల వ్యవసాయ అధికారులతో మంత్రి నిరంజన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. యాసంగి సాగు 72 లక్షల ఎకరాలు దాటే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ విన్నపాన్ని మన్నించి వానాకాలంలో నియంత్రిత సాగుకు రైతులు మద్దతు పలికారు అని తెలిపారు. అయితే యాసంగిలో మక్కజొన్న వేసేందుకు రైతులకు అవకాశం ఇద్దామనుకున్నాం.. కానీ ఇప్పటికే అధికంగా దేశ, అంతర్జాతీయ నిల్వల మూలంగా మళ్లీ మక్క సాగు చేస్తే రైతులు నష్టపోతారు. ఈ క్రమంలో మద్దతు ధర కూడా వచ్చే అవకాశం ఉండదు. ఈ విషయాన్ని ఏఓ, ఏఈవోలు రైతులకు తెలియజేయాలని మంత్రి సూచించారు. మొక్కజొన్నకు ప్రత్యామ్నాయ లేదా మార్కెట్ డిమాండ్ గల పంటలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను నిరంజన్ రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్టులు, చెరువులలో పుష్కలంగా నీరు ఉండడంతో గత యాసంగి కన్నా ఇప్పుడు పంటల సాగు గణనీయంగా పెరుగుతుందని అంచనా ఉన్నట్లు మంత్రి తెలిపారు. కరో

వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక వర్షపాతం
శ్రీశైలం,సాగర్ ప్రాజెక్టులకు భారీగా వరదనీరు
గేట్లు ఎత్తి దిగువకు కిందకు నీరు వదిలిన అధికారులు

హైదరాబాద్,అక్టోబర్13(ఆర్ఎన్ఎ): పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం రాష్ట్రంలో పలుచోట్ల వర్షం కురిసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఉదయం 6గంటల వరకు నమోదైన వర్షపాతం వివరాలను అధికారులు వెల్లడించారు. ఖమ్మంజిల్లా వేంసూరులో 18.7 సెం.మీ, సత్తుపల్లిలో 14.7 సెం.మీ, సదాశివునిపాలెంలో14 సెం.మీ వర్షపాతం నమోదైంది. భద్రాద్రి జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లంలో 15.5 సెం.మీ, దమ్మపేట మండలం అంకంపాలెంలో 12 సెం.మీ, చంద్రుగొండ మండలం మద్దుకూరులో 12సెం.మీ, ములకలపల్లిలో 11.6 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా జోరువాన కురుస్తోంది. అటు రాష్ట్రంలో పలు జిల్లాలో గడిచిన రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి కెసిఆర్ సూచించారు. మరోవైపు భారీ వర్షాలతో కృష్ణా ప్రాజెక్టులకు భారీగా వరద వస్తోంది.

నది పరీహవాక ప్రాంతాలతో పాటు ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద వచ్చి చేరుతోంది. జూరాల ప్రియదర్శిని డ్యామ్‌కు 1,05,007 క్యూసెక్కుల వరద వస్తోంది. దీంతో ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 1,62,440 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,045 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 1044 అడుగుల నీరుంది. పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 8.8454 టీఎంసీలుంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వస్తోంది.

ఇన్ఎ÷-లో 2,47.032 క్యూసెక్కులు వస్తుండడంతో శ్రీశైలం ఏడు గేట్లు పది అడుగుల మేర ఎత్తి 2,22,750 క్యూసెక్కులు దిగువకు వదులు తున్నారు. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 885 అడుగులు కాగా, ప్రస్తుత 884.80 అడుగుల నీరుంది.

పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు, ప్రస్తుతం 214.84 టీఎంసీలు ఉంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తుతోంది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండడంతో 16 గేట్లు పది ఫీట్ల మేర ఎత్తి దిగువకు విడుదల ప్రాజెక్టుకు ప్రాజెక్టుకు ఇన్ఎ÷-లో 2,76,778 క్యూసెక్కులు వస్తుండగా అదే మొత్తంలో దిగువకు విడిచిపెడుతున్నారు. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు, ప్రస్తుత నిల్వ 310.55 టీఎంసీలు. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు, ప్రస్తుత నిల్వ 589.5 అడుగులు మేర నీరుంది. మరో రెండు మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున.. ప్రాజెక్టులకు వరద ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇకపోతే తుంగభద్ర జలాశయనికి వరద ఉధృతి కొనసాగుతోంది. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 1633 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 1633 అడుగులకు చేరింది. అలాగే పూర్తి స్థాయినీటి నిల్వ 100 :855 టీఎంసీలకు గాను...ప్రస్తుతం నీటి నిల్వ 100 :855 టీఎంసీలుగా నమోదు అయ్యింది. జలాశయం ఇన్ ఎ÷-లో 42378 క్యూసెక్కులు, అవుట్ ఎ÷-లో 42174 క్యూసెక్కులుగా ఉంది. వరద ప్రవాహం నేపథ్యంలో బోర్డు అధికారులు జలాశయం నుంచి 12 గేట్లు ఎత్తి 36408 క్యూసెక్కులు నీటిని నదికి విడుదల చేశారు.

వనపర్తి జిల్లాలో భారీ వర్షాలు

వనపర్తి జిల్లాలో భారీ వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఆత్మకూరు, మదన్‌పూర్ వెళ్లేటటువంటి రహదారిపైకి వరద పోటెత్తుతోంది. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఓ యువకుడు రోడ్డు దాటాలని వెళ్లి వాగులోపడి కొట్టుకుపోతూ ఒడ్డుకు చేరాడు. అదృష్టవశాత్తు ఆ యువకుడు ప్రాణాలు దక్కించుకోవడంతో తోటి ప్రయాణీకులు ఊపిరిపీల్చుకున్నారు.

భారీ వర్షాలకు సరళ సాగర్ ప్రాజెక్టు సైఫాన్ సిష్టమ్ ఆటోమేటిక్‌గా ఓపెన్ కావడంతో వంద క్యూసెక్కుల వరదనీటి ప్రవాహం మదన్‌పూర్ రోడ్డు పైకి పారుతోంది.

భువనగిరిలో భారీ వర్షం

వాయుగుండం ప్రభావంతో భువనగిరి, యాదగిరిగుట్టలో భారీ వర్షం కురిసింది. జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. డ్రెయినేజీలు పొంగిపొర్లాయి. ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాల ఆవరణలో భారీగా వర్షపు నీరు నిలవడంతో రైతుబజార్‌కు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అదే విధంగా యాదగిరిగుట్ట పట్టణంలోనూ లోటస్ టెంపుల్ సమీపంలో లోతట్టు ప్రాంతంలోని ఇళ్ల మధ్య నీరు నిలవడంతో స్థానికులు, భక్తులు నానా అవస్థలు పడ్డారు. పలు కాలనీల్లో డ్రెయినేజీలు పొంగిపొర్లాయి. భారీ వర్షల కారణంగా భువనగిర కోటపై నుంచి వర్షపు నీరు కిందకు జాలువారుతోంది. దీంతో కోట పాలకుండను తలపిస్తోంది. ఎన్నడూ లేనంతగా కోట నుంచి వరదనీరు ఉప్పొంగడంతో పెద్ద ఎత్తున జనం తరలివస్తున్నారు. కోట అందాలను ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియో పోస్ట్ చేయడంతో ఆవి కాస్తా వైరల్‌గా మారాయి.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జోరు వానలు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాత్రి నుంచి ఎడతెరిపిలేకుండా వర్షాలు పడుతున్నాయి. ఖమ్మం, చింతకాని, రఘునాథపాలెం, కూసుమంచి, భద్రచలం, దమ్ముగూడెం, చర్ల, భూర్గంపాడు, ఇల్లెందు, కొత్తగూడెం, చంద్రుగొడు, పాల్వంచ మండలాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలు గ్రామాలకు రాకపోకల అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అశ్వారావుపేట మండలంలో పెద్దవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరడంతో అధికారులు రెండు గేట్లు

ఎత్తి 20 వేల క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు. దీంతో దిగువన ఉన్న గుమ్మడివల్లి, రంకపురం గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. నారాయణపురం గ్రామంలో పెద్దవాగు ప్రాజెక్టు దగ్గర వరి పంటలు నీటమునిగాయి. సమీపంలో ఉన్న పశువులు గల్లంతు అయ్యాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

కోల్‌కతాలో తిరిగి కనువిందు చేయనున్న డబుల్ డెక్కర్ బస్సులు

కోల్‌కతా, అక్టోబర్ 13 : పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ప్రతిష్ఠాత్మక డబుల్ డెక్కర్ బస్సులు తిరిగి కనువిందు చేయనున్నాయి. పర్యాటకులను అమితంగా ఆకర్షించే ఈ బస్సులను తిరిగి ప్రవేశపెట్టేందుకు మమతా బెనర్జీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ప్రస్తుతానికి రెండు బస్సులను నగర రోడ్లపై తిప్పేందుకు అనుమతించారు. ఓపెన్ రూఫ్ డబుల్ డెక్కర్ బస్సులను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పూజాకార్యక్రమాల అనంతరం ప్రారంభించారు.

1920 ల్లో ప్రవేశపెట్టిన డబుల్ డెక్కర్ బస్సులను మొన్నటి వరకు అధికారంలో ఉన్న వామపక్ష ప్రభుత్వం 1990 ప్రారంభంలో దశలవారీగా తొలగించింది. 2005 లో చివరి బస్సు నగర రహదారుల నుంచి కనుమరుగైంది. 2011 లో అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ఐకానిక్ బస్సులను తిరిగి తీసుకురావాలని సీఎం మమతా బెనర్జీ.. రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. "ప్రస్తుతం రెండు ఓపెన్ రూప్ డబుల్ డెక్కర్ బస్సులు తీసుకువస్తున్నాం. వీటిని పూజ పరిక్రమ, పండల్ హోపింగ్ కోసం ఉపయోగిస్తారు. అనంతరం వీటిని పర్యాటక రంగం కోసం ఉపయోగిస్తారు. వాణిజ్య సేవలకు ఉద్దేశించినవి కావు" అని రవాణా శాఖ అధికారి ఒకరు చెప్పారు. కొత్త బస్సుల్లో ఆటోమేటిక్ డోర్స్, డెస్టినేషన్ బోర్డులు, పానిక్ బటన్లు, సీసీటీవీ కెమెరాలు వంటి అధునాతన ఫీచర్లు ఉంటాయి. పాత బస్సులకు రెండు తలుపులు ఉండగా.. వీటికి ఒకే తలుపు ఉంటుంది. 51 సీట్లలో ఎగువ డెక్‌లో 16 సీట్లు ఉంటాయి. బస్సులను నీలం, తెలుపు రంగులలో పెయింట్ చేయనున్నారు. ఇంధనం ఖర్చులు రెండింతలు అవుతున్న కారణంగా పాత డబుల్ డెక్కర్ బస్సులను దశలవారీగా తొలగించినట్లుగా తెలుస్తున్నది. అలాగే బీఎస్-4 మోడల్ కావడం వల్ల కాలుష్యం పెరిగిపోతున్నదని అధికారులు చెప్తున్నారు.

నవరాత్రి పండుగ సీజన్ ఇప్పటికే ప్రారంభమై షాపింగ్ పూర్తి స్థాయిలో జరుగుతుండగా.. పండళ్ల నిర్మాణం కూడా చివరి దశలో ఉన్నది. కొన్ని ప్రదేశాలలో దుర్గాదేవి విగ్రహాలు ఇప్పటికే పండళ్లకు వచ్చాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మూడు రోజుల్లో దజన్ల కొద్దీ పూజలను ప్రారంభించబోతున్నారు. నవరాత్రి పూజలు అక్టోబర్ 23 నుంచి ప్రారంభంకానున్నాయి.

తండ్రి వల్లనే మీరు అని మరిచిపోవద్దు : కొడుకులకు సుప్రీంకోర్టు చురక

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: వృద్ధుడైన తండ్రిని ఇంటి నుంచి గెంటివేయడం ఏంటని ఆయన ఇద్దరు కుమారులను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. మీరు ఈ స్థాయికి రావడానికి తన జీవితాన్ని ధారపోసిన విషయం మరిచి వార్ధాక్య దశలో పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసింది. వృద్ధుడైన తండ్రి దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఢిల్లీకి చెందిన ఇద్దరు సోదరులపై సుప్రీంకోర్టు విరుచుకుపడింది.

వృద్ధుడినైన తనకు నిర్వహణ ఖర్చులు ఇవ్వకుండా బహుళ జాతీయ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్న తన ఇద్దరు కుమారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జస్టిస్ ఖాన్విల్కర్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం.. తల్లిదండ్రుల విషయంలో కుమారుల తీరును ఎండగడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మీరు అతడి వల్లనే అనేది మర్చిపోకండి. ఆయన కారణంగానే ఉన్నతంగా చదివి ఉద్యోగాలు సంపాదించారని, ఆయన కారణంగా వచ్చిన పూర్వీకుల ఆస్తిపై ఆయనకు హక్కు లేకుండా చేయడం క్షమించరానిదని చెప్పింది. ఇంటి నుంచి బయటకు వెళ్లమని బలవంతం చేయడం, ఆర్థిక సాయం ఇవ్వడానికి నిరాకరించడం వంటి చర్యలు ఎంతమాత్రమూ ఉపేక్షించదగినవి కావని తెలిపింది. ఆయన పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తిని చేజిక్కించుకోవడం, దానిపై వచ్చే కిరాయిల్లో కొంత వాటా కూడా చెల్లించకపోవడం ఏమిటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

తనను ఇంటి నుంచి గెంటేశారని గత ఏడాది వృద్ధ తండ్రి పెట్టుకున్న పిటిషన్‌ను విచారించిన ట్రిబ్యునల్ కోర్టు.. ఇద్దరు కుమారులు తమ తండ్రికి నిర్వహణగా రూ.7 వేలు చెల్లించాలని ఆదేశించింది. తల్లిదండ్రుల నిర్వహణ, సంక్షేమం, సీనియర్ సిటిజన్స్ చట్టం, 2007 లోని నిబంధనలను ఉటంకిస్తూ కుమారులు ట్రిబ్యునల్ ఉత్తర్వును హైకోర్టులో సవాలు చేయడంతో హైకోర్టు స్టే ఇచ్చింది. దాంతో తండ్రి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుత కాలంలో రూ.7 వేలు ఒక మనిషి మనుగడకు సరిపోయేంత మొత్తం కాదని ఉన్నత న్యాయస్థానం చెప్పింది. దాంతో తండ్రి నిర్వహణకు రూ.10 వేలు ఇప్పించాలని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. వారంలోపు సమాధానం ఇవ్వాలని ఇద్దరు కుమారులకు సుప్రీంకోర్టు నోటీసులు పంపింది.

హామీలను తుంగలో తొక్కారు

-దుబ్బాక ప్రచారంలో ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేయడం సరైంది కాదని వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఆది శ్రీనివాస్ అన్నారు మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని అచ్చు మాయిపల్లి గ్రామంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు . జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు .

అనారోగ్యంతో బాధపడుతున్న..యువకునికి టి ఆర్ కె ట్రస్ట్

-తోటరామ్ కుమార్ చేయూత

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి):అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం కోసం ఎదురుచూస్తున్నా నిస్సహాయ యువకునికి టి ఆర్ కే ట్రస్ట్ చేయూతనందించింది.

వివరాల్లోకి వెళితే చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన గంగిపల్లి చిరంజీవి వృత్తిరీత్యా సెలూన్ షాప్ లో పని చేసి జీవనం గడుపుతున్న క్రమంలో విధి వక్రీకరించి అనారోగ్యం రూపంలో తనకు పేగుకు సంబంధించిన వ్యాధి వచ్చింది వెంటనే ఆస్పత్రి వైద్యుల సు సంప్రదించగా పెద్ద పేగు ఇన్ఫెక్షన్ గురి అయిందని ఆపరేషన్ చేయాలని అందుకుగాను లక్ష రూపాయలు ఆవుతాయని తెలిపారు. విషయం తెలుసుకున్న టి ఆర్ కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రామ్ కుమార్, ట్రస్ట్ డైరెక్టర్ మొట్టల మహేష్ కుమార్ స్పందించి చేయూత నందించారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ ఎంక్వయిరీ టీం సభ్యులు సంతోష్, రాకేష్, కార్తిక్ మాట్లాడుతూ ఆపరేషన్ వైద్య ఖర్చుల కోసం ఎదురుచూస్తున్న చిరంజీవికి ట్రస్టు తరపున సహాయం అందించామని తెలిపారు. ఈ సందర్భంగా సనుగుల సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్ మాట్లాడుతూ విషయం తెలుసుకున్న టి ఆర్ కె ట్రస్ట్ స్పందించి తక్షణ సహాయం అందించారని, అలాగే దాతలు ఎవరైనా సరే ముందుకు వచ్చి చిరంజీవికి సహాయం అందించాలని కోరుతున్నామన్నారు. బాధిత బంధువులు మాట్లాడుతూ దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తమకు తోచిన సహాయం అందించాలని కోరారు.

బైకును ఢీకొన్న కారు..
తల్లీకొడుకు దుర్మరణం

నల్లగొండ, అక్టోబర్ 13: నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైకును ఇన్నోవా కారు ఢీకొట్టడంతో తల్లీకొడుకు మృతి చెందారు. చింతపల్లి మండలం పోలేపల్లి రామ్‌నగర్ గేట్ సమీపంలో హైదరాబాద్-నాగార్జునసాగర్ రహదారిపై మంగళవారం ఉదయం ఈ దుర్ఘటన జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం బైరాపురం గ్రామానికి చెందిన అలివేలు(45) ఆమె కుమారుడు హరీశ్(18) బైకుపై మాల్‌కు వచ్చారు.

మంగళవారం ఉదయం తిరుగు ప్రయాణంలో పోలేపల్లి రామ్‌నగర్ గేట్ వద్దకు చేరుకోగానే హైదరాబాద్ నుంచి దేవరకొండ వైపు వెళ్తున్న ఇన్నోవా ఢీకొట్టింది.

బైకు ఎగిరిపడటంతో తీవ్రగాయాలై ఘటనాస్థలంలోనే హరీశ్ దుర్మరణం చెందాడు.

గాయపడిన అలివేలును చికిత్స 108 వాహనంలో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

అమెరికా సర్వేల్లో ముందంజలో జో బిడెన్

వాషింగ్టన్ అక్టోబర్ 13: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జో బిడెన్ విజయం స్పష్టం కనిపిస్తున్నదని అమెరికాలోని పలు వార్తాపత్రికల సర్వేలు చెప్తున్నాయి. అయితే ఇద్దరి మధ్య విజయావకాశాలు చాలా తక్కువ శాతంతో ఉండటంతో అమెరికన్లతోపాటు ఇతర దేశాల ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. అమెరికా ఎన్నికల సమయంలోనే కరోనా వైరస్ మహమ్మారి డొనాల్డ్ ట్రంప్ విజయంపై చాలా ప్రభావం చూపుతున్నదని రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతుండగా.. కరోనా విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉన్నారంటూ అమెరికా ప్రజలు ట్రంప్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. కరోనా పాజిటివ్‌గా ఉన్న సమయంలో ట్రంప్‌కు ప్రజల నుంచి సానుభూతి లభించగా.. ఇప్పుడు మాత్రం ప్రజలు ఆగ్రహంతో ఉన్నట్లుగా కనిపిస్తున్నది.

సీఎన్ఎన్ పోల్ సర్వేలో ట్రంప్ కన్నా జో బిడెన్ 11 శాతం ఎక్కువ ప్రజల మద్దతు ఉన్నట్లుగా తేలింది. కరోనా విషయంలో ట్రంప్ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించారని, ఇలాంటి అధ్యక్షుడు మళ్లీ రావడం వలన ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అభిప్రాయపడుతున్నట్లు చాలా మంది చెప్పినట్లు తెలుస్తున్నది. కరోనా విషయంలో ట్రంప్‌ది బాధ్యతారాహిత్యమని 63 శాతం మంది చెప్పగా.. తన చుట్టూ ఉండేవారి భద్రత, వైరస్ వ్యాప్తి ప్రమాదాన్ని విస్మరించారని పలువురు అభిప్రాయపడ్డారు. సియానా కాలేజీతో కలిసి న్యూయార్క్ టైమ్స్ నిర్వహించిన సర్వేలో కూడా జో బిడెన్‌కు మద్దతుగా ఓటర్లు నిలిచారు. రెండు ఎన్నికల్లోనూ నెవాడాలో బిడెన్ కంటే ట్రంప్ 6 పాయింట్లు వెనుకబడి ఉన్నారు. నాలుగేండ్ల క్రితం ట్రంప్ ఒహియో నుంచి గెలిచినప్పటికీ, ప్రస్తుత పోల్‌లో అతను ఇంకా బిడెన్ కంటే 1 పాయింట్ వెనుకబడి ఉన్నాడు. అయితే, టెక్సాస్ ఒక్కటే ట్రంప్‌కు మద్దతుగా నిలుస్తుండటం విశేషం.

ట్రంప్‌కు తగ్గుతున్న మద్దతు

ఎన్నికలకు మూడు వారాల కన్నా తక్కువ సమయం ఇంకా మిగిలి ఉన్నది. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. ప్రత్యర్థులతో పోలిస్తే దేశవ్యాప్తంగా ట్రంప్కు మద్దతు గణనీయంగా తగ్గుతున్నట్లు కనిపిస్తున్నది. ఆయన ప్రవర్తన కారణంగా మహిళలు, వృద్ధులు, పట్టణ ప్రజలు దూరమవుతున్నట్లుగా స్పష్టమవుతున్నది. అమెరికాలో స్థిరపడిన విదేశీయులు ట్రంప్ వైఖరి కారణంగా ఆయనకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నది స్పష్టంగా కనిపిస్తున్నది. హెచ్1బీ1 వీసాల విషయంలో ట్రంప్ అమెరికన్లకు మద్దతుగా నిలబడటంతో అక్కడి భారతీయులు సహా ఇతర దేశాల వారు ట్రంప్‌పై కన్నెర్రజేస్తున్నారు. వీటన్నిటి మధ్య, కరోనా వైరస్ కారణంగా దవాఖానలో చేరిన ట్రంప్.. మళ్లీ ప్రచారం చేయడానికి నిరాశ చెందడం మైనస్ పాయింట్.

బిడెన్ క్యాంపెయిన్‌కు 3665 కోట్లు

జో బిడెన్ క్యాంపెయిన్ నిమిత్తం ఈ ఏడాదిలో ఇప్పటివరకు 500 మిలియన్ డాలర్లు (సుమారు రూ.3,665 కోట్లు) ఖర్చు చేసింది. గత నెల, బిడెన్ ప్రచారం టెలివిజన్, రేడియో కోసం 3 40.3 మిలియన్ డాలర్లు (సుమారు రూ.295 కోట్లు) ఖర్చు చేశారు. అదే సమయంలో, యాడ్ ట్రాకింగ్ సంస్థ అడ్వర్టైజింగ్ అనలిటిక్స్ ప్రకారం.. డొనాల్డ్ ట్రంప్ ప్రచారం కోసం 23.3 మిలియన్ డాలర్లు (సుమారు రూ.170 కోట్లు) ఖర్చు చేశారు. గత వారం ఆయన తరపున ప్రచారం కోసం ఖర్చు చేసిన మొత్తానికి ఇది కొంచెం ఎక్కువ. గత వారం ఫేస్‌బుక్ ద్వారా ప్రచారం కోసం ట్రంప్ 5.2 మిలియన్ డాలర్లు (సుమారు రూ.38 కోట్లు), బిడెన్ 5.9 మిలియన్ డాలర్లు (సుమారు రూ.43 కోట్లు) ఖర్చు చేశారు.

7వ డివిజన్‌లో కోవిడ్-19 ఉచిత వైద్య శిబిరానికి స్పందన

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి):47వ డివిజన్ పరిధిలోని రిషి కాన్వెంట్ స్కూల్ లో కార్పొరేటర్ ×మహమ్మద్ శర్ఫుద్దీన్× ఆధ్వర్యంలో మంగళవారం కోవిడ్-19 ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా శర్ఫుద్దీన్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు మారిన నేపథ్యంలో డివిజన్ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కోవిడ్ టెస్టులు చేయించుకోవడానికి డివిజన్ ప్రజలతో పాటు ఇతర డివిజన్ల ప్రజలు కూడా వచ్చారు. కోవిడ్ టెస్టులు చేయించుకున్న వారిలో ఎవరికి పాజిటివ్ నిర్ధారణ కాలేదు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి, ల్యాబ్ టెక్నీషియన్ తిరుపతి, సిబ్బంది పూలమ్మ, పుష్పలత, రిషి కాన్వెంట్ ప్రిన్సిపాల్ చెన్నప్ప, డివిజన్ పెద్దలు పాల్గొన్నారు.

అమెజాన్ ఇండియా యాప్ ద్వారా హంగామా మ్యూజిక్‌పై మీ ప్రీతిపాత్రమైన పాటలను ప్లే చేయాలని అలెక్సాను కోరవచ్చు

హైదరాబాద్, అక్టోబర్ 13: సంగీత ప్రియులు ఇక అమెజాన్ ఇండియా ఆండ్రాయిడ్ యాప్ మీద హంగామా మ్యూజిక్ నుంచి తమ ప్రీతిపాత్రమైన పాటలను వినిపించాలని అలెక్సాను కోరవచ్చు. వినియోగదారుల, వినియోగదారుల అనుభవాన్ని విస్తరింపజేసే, వ్యాపింపజేసే లక్ష్యంతో విభిన్న యాప్‌లను తాకకుండనే షాపర్లు తమకు ఇష్టమైన, ప్రీతిపాత్రమైన పాటలను వినేలా చేయడమే దీని లక్ష్యం.

దీంతో 20కి పైగా భారతీయ, అంతర్జాతీయ భాషల్లో 1.5 కోట్లకు పైగా గేయాలను పొందేందుకు వెసులుబాటు లభిస్తుంది. వివిధ తరాలకు చెందిన, కళాకారులతో కోసం పాడిన పాటలు, ఆల్బంలోని మొత్తం గేయాలను ఖాతాదారులు లేదా వినియోగదారులు వినవచ్చు.

వివిధ నటుల కోసం కంపోజర్లు, గాయకులు, నటులు, నిర్దిష్ట సందర్భ ధోరణులు, థీమ్స్‌ల్లో ఆలాపించిన గేయాలను వినిపించాలని అలెక్సాను వినియోగదారులు కోరవచ్చు. హంగామా మ్యూజిక్ నుంచి వినియోగదారులు, సంగీత ప్రియులు పాటలు వినాలంటే అమెజాన్ ఇండియా యాప్ మీద గల అలెక్సా ట్యాబ్ (మైక్రో ఫోన్ ఐకాన్)ను క్లిక్ చేయాల్సి ఉంటుంది. అటుపై వినియోగదారులు హంగామా మ్యూజిక్‌పై అలెక్సా-అరిజిత్ సింగ్, హంగామా మ్యూజిక్ లైబ్రరీ నుంచి బాలీవుడ్‌లోని అగ్రశ్రేణి 40 పాటల ప్లే కోసం అలెక్సా-ప్లే గెండా ఫూల్ పాటల వాయిస్ కమాండ్ వాడాలి.

హంగామా డిజిటల్ మీడియా సీఓఓ సిద్ధార్థ రాయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'అమెజాన్ వాయిస్ బేస్డ్ అసిస్టెంట్ అలెక్సాతో మా అనుబంధం మా వినియోగదారులకు సుసంపన్న, బహుళ చానెళ్లను సౌకర్యవంతంగా అందుబాటులోకి తేవడానికి సహాయపడుతుంది.

గత 18 నెలలుగా టెక్నాలజీ వినియోగం పెంపుదలతో వాయిస్ కమాండ్ల ద్వారా హంగామా మ్యూజిక్ వినియోగం రెండు రెట్లు పెరగడం మేం గమనించారు. అమెజాన్ అలెక్సాతో మా భాగస్వామ్యంతో మేం భవిష్యత్‌లో ఆశ్చర్యచకితులం కానున్నాం. అమెజాన్ ఇండియా యాప్ మీద తమకు ప్రీతిపాత్రమైన సంగీతం తేలిగ్గా లభ్యం అవుతున్నందుకు వినియోగదారులు మమ్ముల్ని అభినందిస్తారు'అని వ్యాఖ్యానించారు.

అమెజాన్ ఇండియా ఆండ్రాయిడ్ యాప్ మీద అలెక్సా ట్యాబ్ (మైక్రో ఫోన్ ఐకాన్) క్లిక్ చేసి, హంగామా మ్యూజిక్ నుంచి మీకు ఇష్టమైన, ప్రీతిపాత్రమైన పాటలను వినడానికి వాయిస్ కమాండ్లను ఉపయోగిస్తే చాలు.

మరింత సమాచారం కోసం షషష.ష్ట్రబఅస్త్రుఖి.శీతీస్త్ర అనే వెబ్‌సైట్‌ను సందర్శించండి.

రైతు వేదిక నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 13 (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలంలో బండపల్లి, మర్రిగడ్డ, మూడపల్లి, చందుర్తి, మల్యాల గ్రామాల్లో నిర్మిస్తున్న రైతు వేదిక భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్ పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన, నాణ్యత లోపించకుండా రైతు వేదిక భవనాలను దసరా పండగ వరకు పూర్తి చేయాలన్నారు, మండలం లో రైతు వేదిక నిర్మాణ పనులు వేగవంతంగా జరగడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్, పిఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి దుర్గా రాజ్, ఐకేపీ ఏపీఎం రజిత, సర్పంచులు న్యాత విజయ జార్జ్, నేతికుంట జలపతి, అంజి బాబు. ప్రేమ లత, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు...

ఆహ్వానం

కమలాకర లలిత కళాభారతి

శ్రీ త్యాగరాయ గాన సభ సంయుక్త ఆధ్వర్యంలో

మహాకవి శేషేంద్ర 94వ జయంతి సాహిత్య సదస్సు

20 అక్టోబర్, 2020, మంగళవారం

సాయంత్రం 6:00 గంటలకు

వేదిక: కళా సుబ్బారావు కళా వేదిక, శ్రీ త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్

అధ్యక్షులు : ఆచార్య ననుమాస స్వామి, విశ్రాంత ఆచార్యులు, తెలుగు శాఖ, ఉస్మానియా యూనివర్సిటీ

ముఖ్యఅతిథి : ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, కవి, విమర్శకులు, పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్